# పోలింగ్ కేంద్రాల ఏర్పాటు


16 లో..





గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల వాతావరణం


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 6,ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## స్థానిక ఎన్నికల్లో..
# సముచిత ప్రాధాన్యత
## ఫలించిన బీసీల ఐక్యతరాగం..



- బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ నిర్ణయం
- కుల గణన చారిత్రాత్మక మంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- రాష్ట్రంలో బీసీలు 56 శాతం
- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుంది. ఎట్టకేలకు కులగనన సర్వే నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించింది. రాజకీయరంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్ద కాలంగా బీసీలు పోరాటం చేస్తున్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ పదవులకు పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ సముచిత ప్రాధాన్యత కల్పించడం లేదని బీసీలు ఆందోళన చేపట్టారు. వివిధ పార్టీలలోని బీసీలంతా ఐక్యమై ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ కులగనన చేసి తీరుతామని ఇచ్చిన హామీ ని నిలుపుకున్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

2లో...

## విద్యార్థుల్లో
# వసంత పంచమి

### విద్యార్థి ఇంటికి వెళ్ళి ప్రేరణ

- చదువుల్లో వెనుక బడిన విద్యార్థులకు బాసట
- పాఠశాలల వారీగా విద్యార్థుల గుర్తింపు
- ఒక్కో విద్యార్థికి ఒక్క ఉద్యోగికి బాధ్యత

భువనగిరి, ప్రభాతవార్త :

చదువుల్లో వెనుకబడ్డ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల్లో వసంత పంచమి నింపేలా అడుగులు వేశారు. విద్యార్థుల్లో భయం అనే భావనను తొలగించి కొత్త చిగురు తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రేరణ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. చదువులంటేనే భయపడే విద్యార్థుల్లో మనోధైర్యం నింపి ప్రేరణకు జిల్లా కలెక్టర్ వినూత్నంగా ఆలోచించారు. నిత్యం పరిపాలన వ్యవస్థలో క్షణం తీరిక లేకుండా ఉండే పాలన అధికారే రాబోయే పబ్లిక్ పరీక్షల్లో జిల్లా నుంచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో చదువుల్లో వెనుకపడ్డ విద్యార్థులకు అధికార యంత్రాంగం సమన్వయంతో బాసటగా నిలుస్తున్నారు.

2 లో..



నూతన ఒరవడికి కలెక్టర్ శ్రీకారం

## పెద్దగట్టు జాతరకు
# ఏర్పాట్లు చేయాలి

సమీక్ష సమావేశంలో అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. బుధవారం సూర్యాపేటలోని దురాజ్ పల్లి పెద్దగట్టు వద్ద సంబంధిత శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

వివరాలు 16 పేజీలో...





# కల్యాణం కమనీయం రమణీయం

- ఉత్సవాలను తిలకిస్తున్న భక్తజనం
- మంగళ సూత్రాలను భక్తులకు చూపిస్తున్న అర్చకులు
- కళ్యాణ మండపంలో వేంచెసిన స్వామి అమ్మవార్లు
- పట్టు వస్త్రాలు,తలంబ్రాలను తెస్తున్న ఎమ్మెల్యే దంపతులు
- భక్తజనసంద్రంగా మారిన చెర్వుగట్టు

8 లో..



2 లో..

# 197 మంది బాలల గుర్తింపు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

### స్మైల్‌బాలలను వెట్టిచాకిరి కి గురి చేస్తే చర్యలు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జిల్లాలో జనవరి నెలలో నెలరోజుల పాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను పగడ్బందిగా నిర్వహించామని జిల్లా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 197 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షులకు క్షేమంగా అప్పగించడం జరిగినదని అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, బిజెపి బీసీలకు 42 సీట్లు ఇస్తామని హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసురుతున్నారు. ఏ మేరకు అమలు అవుతుందో వేచి చూడాలి. సర్వే ప్రకారం రాష్ట్రంలో 56. 33 బీసీలు ఉన్నట్లు తేల్చారు. ఉన్న జనాభాలో సగభాగానికి పైగా బీసీలు ఉండటంతో కాంగ్రెస్ కూడా ఎన్నికలలో సరి అయిన ప్రాధాన్యత కల్పించేందుకు అడుగులు వేస్తుంది. జరగబోయే స్థానిక సమరంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రకారం సీట్లు కేటాయించకపోతే నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ముందు చూపుతో 42 శాతం సీట్లు ఇస్తామని తేల్చి చెప్పింది. చట్టపరంగా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. పార్టీ పరంగా ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు ఇస్తారు జరగబోయే రాజకీయ పరిణామాలను గమనించాల్సిందే. కుల గణన జరగాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటులో డిమాండ్ చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వము కుల గణన చేసి దేశ స్థాయిలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. 2014లో బీసీ జనాభా 51 శాతం ఉండగా సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ప్రస్తుతం బీసీ జనాభా 56.33 శాతానికి చేరుకుంది. ప్రతి సంవత్సరం బీసీ జనాభా పెరుగుతుంది. ఎస్సీలు 17.43 ఉండగా ఎస్టీలు 10.45 ఉన్నారు. బీసీలు 46.25 ఉండగా బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అంతా కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా 56.33 ఉన్నట్లు కుల గణనసర్వే నివేదిక తేల్చి చెప్పింది. దేశంలో 1931లో జరిగిన కులగననవివరిది. ఆ తర్వాత నిర్వహించలేదు. బిసి ఎస్సి ఎస్టి బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరిచేందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టి సంవత్సర కాలంలో పూర్తిగా వించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యత బీసీలకు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. బలహీన వర్గాలు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికలను రూపొందించి అమలు చేసే నిమిత్తం ఈ సర్వేను చేపట్టారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వారికి కూడా అందనున్నాయి. రాష్ట్రంలో 2024 నవంబర్ 6న సర్వే ప్రారంభించి అదే సంవత్సరం డిసెంబర్ 25 న పూర్తి చేశారు. అన్ని వర్గాల అభిప్రాయాలతో సర్వేను శాస్త్రీయమైన పద్ధతిలో చేశారు. ఏది ఏమైనాప్పటికీ సర్వే తో బీసీలకు వివిధ రంగాలలో మరింత ప్రాధాన్యత పెరగనుంది. తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని బీసీలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు కూడా ఐక్యతతో తమ సత్తా చూపిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ఉండి ఆదిపత్యాన్ని చాటుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఈనెల 15 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల హీట్ పెరుగుతుంది. రిజర్వేషన్ల తేలాల్సి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామ పంచాయతీలు 71 మండలాలు 762 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. డిలిమిటేషన్ తో మరికొన్ని ఎంపీటీసీ స్థానాలు పెరగనున్నాయి. కొత్త గ్రామపంచాయతీలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. బీసీలు మాత్రం గ్రామాల్లో ఎన్నికల్లో సత్తా చాటేందుకు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.

# విద్యార్థుల్లో వసంత పంచమి

మొదటి పేజీ తరువాయి

వెనుక బడిన విద్యార్థుల జాబితాలను ఇప్పటికే పాఠశాలల వారీగా సిద్ధం చేసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రభుత్వ ఉద్యోగికు ఒక విద్యార్థి బాధ్యత అప్పగించి వారిలో చదువుల పట్ల ఆసక్తి పెంచే ప్రయత్నానికి బుధవారం నుంచే కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలోనే ప్రయోగనాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదలయ్యే నాటి వరకు వారానికి ఒక రోజు (బుధవారం) చొప్పున తనకు కేటాయించిన విద్యార్థి ఇంటికే తెల్లవారుజామున 6 గంటలకే వెళ్లి మనోధైర్యాన్ని నింపడంతో పాటు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ప్రేరణ కల్పించే దిశగా పక్కా ప్రణాళికతో అధికార యంత్రాంగాన్ని కదిలిస్తున్నారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, చదువుకోవాల్సి న ఆవశ్యకతను, స్వీయ అనుభవాలను చదువుల్లో వెనుకబడ్డ విద్యార్థి ఇంటికే వెళ్లనున్న ప్రభుత్వ ఉద్యోగి సదరు విద్యార్థి తల్లిదండ్రులకు వివరించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు జిల్లా కలెక్టర్ కొత్త కార్యక్రమానికి అంకురార్పణ చేయడంతో అధికార యంత్రాంగంలో సైతం సానుకూలత వ్యక్తం చేయడంతో పాటు వెనుక బడ్డ విద్యార్థులకు ప్రేరణ కల్పించే బాధ్యత లభించిందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రతి ఉన్నతాధికారి బుధవారం రాత్రి వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాల్లో బస చేసి బుధవారం తెల్లవారుజామున్నే తనకు కేటాయించిన విద్యార్థి ఇంటికే సదరు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో కలిసి వెళ్లనున్నారు. విద్యార్థి చదువుల్లో వెనుకబడడానికి గల కారణాలను నిశితంగా పరిశీలించడంతో పాటు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో అనుసరించాల్సి న విధి విధానాలపై విద్యార్థులను చైతన్యం చేసేందుకు సమగ్రమైన ప్రణాళికలతో అధికారులు బుధవారం రాత్రే మండల కేంద్రాలకు చేరుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 163 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారుగా 3362 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరిలో చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను జాబితాలను గుర్తించి ప్రతి విద్యార్థి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగిని విద్యార్థి లేచే సమయానికి వారి ఇండ్ల వద్దకు చేరుకుని వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయడానికి అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ సారథ్యంలో ప్రయోగాత్మకంగా రూపొందించిన అంశాలను విద్యార్థులకు వివరించడానికి కదిలారు. రాష్ట్రంలోనే ప్రయోగనాత్మకంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇప్పటికే సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై దృష్టి సారించి అటు నాణ్యమైన వంటకాలతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కసరత్తు ఫలించడంతో రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులచే శభాష్ అనిపించుకున్నారు. విద్యార్థి ఇంటికే జిల్లా స్థాయి అధికారులే వెళ్ళి అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఫలితాలు సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.







## 197 మంది బాలల గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు బాలురులు 82 మంది, బాలికలు 15 మంది ఉన్నారు, అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు బాలురు 75 మంది బాలికలు 22 మంది ఉన్నారు అని ఎస్పీ తెలిపారు.అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో వీరందరినీ గుర్తించి వీరికి రక్షణ కల్పించడం జరిగినది అన్నారు. ఆపరేషన్ స్మైల్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది అందరూ బాగా పని చేశారు, బాలల రక్షణలో తనిఖీలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. బాలల వికాసానికి, బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని కోరినారు. వెట్టిచాకిరి గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రెస్క్యూ ఆపరేషన్స్ ద్వారా 197 మంది పిల్లలను గుర్తించడంలో బాగా పని చేసిన పోలీసు సిబ్బంది, జిల్లా బాల రక్షణ అధికారులను, వివిధ శాఖల సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను అని ఎస్పి తెలిపారు.చదువులతో మంచి భవిష్యత్తు ఉన్నది అనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి, ప్రభుత్వాలు ఉచిత వసతి తో కూడిన విద్యను అందిస్తున్నాయి, పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలి అని తల్లిదండ్రులకు ఎస్పి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

*నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:*

30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి నడిగూడెం మండలం చాకిరాలలో వారి చిత్రపటానికి మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా



మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లోని ఉత్తంకుమార్ రెడ్డి ఓ నీతి నిజాయితీ ,నిబద్ధతగల వ్యక్తి అని, ఎంతో అపారమైన రాజకీయ అనుభవం గల వ్యక్తి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి చైర్మన్ కావడం మాదిగ మరియు ఉప కులాల అదృష్టమని అన్నారు. అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని , వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని అన్నారు స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గారి సహకారం మంత్రి గారికి ఉందని అన్నారు కార్యక్రమంలో నూకపొంగు వెంకటేశ్వర్లు ,రెడ్డి సైదులు, సందీప్ ముత్యాలు స్వామి బాబు గడ్డమీద వీరమ్మ వీరమ్మ సాయి సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి

*కోదాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:*

ఎలాంటి రాజకీయ ప్రయోజనాలకు తావు లేకుండా కుల గణన సర్వే జరిపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాత ప్రభుత్వం అని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీసీ నాయకులు కందుల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నమీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నిష్పక్షపాతంగా కుల గనన జరిపి బీసీల సంఖ్య 56.33 శాతం అని తేల్చడం శుభ పరిణామం అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో బీసీలను 51 ఓసీలను 21 శాతంగా తేల్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 56.33 ఓసీలు 15.7 గా తెలిసి నిజాయితీని చాటుకుందని అన్నారు. బీసీల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ్ దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కె బషీర్, పట్టణ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సుందరి వెంకటేశ్వర్లు, సైదిబాబు, మాజీ కౌన్సిలర్లు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, గంధం యాదగిరి, షాబుద్దీన్, ఎస్.కె మదర్, గుండెల సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు బాగ్దాద్, కాంగ్రెస్ నాయకులు తుమాటి నాగిరెడ్డి, చామర్తి బ్రహ్మం, కునుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి



*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలకు విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న నేపథ్యంలో ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం హాలియా సుందరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు దోచి పెట్టేదిగా ఉందన్నారు. ఈ దేశంలో నిరుద్యోగం, పేదరికం తాండవిస్తుందని అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు లేక, రైతాంగాన్ని గిట్టుబాటు రాక, వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేక తల్లడిల్లుతుంటే ఈ బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఎద్దేవ చేశారు. విద్యా, వైద్యం ఉపాధి ధరల ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ మతోన్మాద విధానాలను వేగంగా అమలు చేస్తున్న బిజెపికి ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఏ ఒక్కటి పూరిస్థాయిలో అమలు చేయకుండా మాయమాటలతో కాలం గడుపుతుందని ఈ విధానాలపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి పోరాడుతామని అన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద బడ్జెట్ ప్రజలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను, కూన్ రెడ్డి నాగిరెడ్డి, అనుముల, నిడమనూర్, త్రిపురారం, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల కార్యదర్శులు అవుత సైదయ్య, కందుకూరి కోటేష్, దైద శ్రీను, దుబ్బ రామచంద్రయ్య, జె. రవి నాయక్, వివిధ మండలాల నాయకులు కోమండ్ల గురువయ్య ,ఎన్ సోమయ్య, వేములకొండ పుల్లయ్య, చిరు నాగర్జున, కారంపూడి ధనలక్ష్మి, కోరే రమేష్, రేవెల్లి వెంకటయ్య, దోరపల్లి మల్లయ్య, పోదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*పెద్దవూర ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పులిమల కృష్ణారావు మాదిగ మాటాడుతూ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఫలితం నిన్న జరిగిన అసెంబ్లీ తెలంగాణ ప్రభుత్వం లో వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం తీర్మానాన్ని అమలు చేయడం ఎంతో సంతోషమన్నారు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశాల కన్నా ఒక్కరోజు ముందల పెద్దలు మాజీ మంత్రులు జానా రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడుకుంటూ ఎస్సీల వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా రేపు జరిగే అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేయడం జరుగు తుందని చెప్పిన జానా రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఈ వర్గీకరణ కోసం కృషి చేసిన మంత్రులు శాసనసభ్యులు వివిధ హోదాల్లో ఉన్న వర్గీకరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరు కూడా నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్క ముడి ముత్యాలు మాదిగ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య మాదిగ, దున్న వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు మెల్లెపల్లి నరేందర్, హరి శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## చదువులతల్లి సరస్వతీదేవి విగ్రహానికి శంకుస్థాపన

**చండూరు రూరల్,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చదువు లమ్మ తల్లి సరస్వతీదేవి విగ్రహానికి దాత లోక వెంకటేశ్వర్లు సహకారంతో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్.సరస్వతి ఆధ్వర్యం లో శంకుస్థాపన చేశారు.ఈ సంద ర్భంగా సహకరించిన దాతకు పాఠశాల సిబ్బంది,గ్రామ యువకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బొడ్డు సతీష్‌గౌడ్,పిన్నింటి నరేందర్‌రెడ్డి,చెరుకు శివగౌడ్, కొడతం కిరణ్ కుమార్‌రెడ్డి,ఐరిగి శివకుమార్,ముక్కామల రాజు,పోలె సురేష్,పాఠశాల సిబ్బంది లక్ష్మీనారాయణ,శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగు రైతులకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహం

**: జిల్లా మేనేజర్ మధుసూదన్ రెడ్డి**



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:** ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందని, బిందు సేద్యం సబ్సిడీతో పాటు, మొక్కల కొనుగోలుపై సబ్సిడీ నీ అందజేస్తుందని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ కూన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం కుపాస్ పల్లి గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును ప్రభుత్వం అందిస్తుందని, ఆయిల్ పామ్ సాగు తో ప్రతి రైతు ఒక ఎకరానికి రూ. 1 లక్ష నికర ఆదాయం పొందవచ్చునని, రైతులకు భవిష్యత్ లాభదాయక పంట అని అన్నారు. ఆయిల్ ఫామ్ తో పాటు అంతర పంటలు వేసినట్లయితే అదనంగా మరో రూ. 40 నుంచి 50 వేల వరకు అధనంగా లాభం పొందవచ్చునన్నారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.03 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనె ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఆఫీసర్ బి. సంపత్ కుమార్, సిబ్బంది రాజు, కోటేశ్, రైతులు ఐద్దయ్య, నారాయణ, చంద్రయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 9 లక్షలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** అంగరంగ వైభవంగా నిర్వహించిన పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణ ఉత్స వాలకు వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలు,స్వామి వారి కళ్యాణ కట్నాలను సాయంత్రం లెక్కించగా రూ.8,89,445.00 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో బ్రహ్మోత్స వాల ముఖ్య అధికారి కృష్ణ,ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.భాస్కర్,డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి,బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి సిబ్బంది,వివిధ దేవాలయాల నుండి డిప్యుటేషన్‌పై వచ్చిన ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆర్జిఏ యాప్ ను ప్రచారం చేసిన ఐదుగురు నిందితుల అరెస్టు

*మునగాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*
ఆర్జిఏ యాప్ ను ప్రచారం చేసిన ఐదు అరెస్ట్ చేసినట్లు సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తక్కువ రోజులలో ఎక్కువ మొత్తం లో డబ్బులు సంపాదించవచ్చని ప్రచారం చేసిన ఐదుగురు నిందితులైన ఏనుగుల శంకర్ రావు, బేతం ప్రభాకర్ రెడ్డి, గండు యల్లయ్య అలియాస్ అజయ్, రెడ్డిపల్లి బుచ్చిబాబు , కేతావత్ మూన్ సింగ్ అను వ్యక్తులు ఏనుగుల శంకర్ రావు సూచనలపై సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ కూసుమంచిలో ఆర్జిఏ ఆఫీసులు ఓపెన్ చేసి అమాయకులైన ప్రజలకు తక్కువ సమయములో ఎక్కువ డబ్బులు వస్తున్నాయని ప్రచారం చేశారన్నారు. ఆర్జిఏ స్కీమ్ గురించి ఎక్కువగా ప్రచారం చేసి చైన్ సిస్టం స్కీం ఎప్పటికైనా డేంజర్ అని తెలిసి కూడా వారికి ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల అక్రమమైనప్పటికీ తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆర్జీఏ స్కీమ్ నందు అమాయక ప్రజలకు ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపి దానిలో వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాలని పెట్టుబడి పెట్టించినారు. వారిని అరెస్ట్ చేసి వారి వద్ద రూ. 3,50,000/ డబ్బులు వారు ఉపయోగించిన 5 సెల్ ఫోన్ లు స్వాధీన్న చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్ట్ నందు హాజరు పరిచినట్లు తెలిపారు . ఇటువంటి చైన్ సిస్టం స్కీంలు , మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ లో ఎవరు కూడా పెట్టుబడి పెట్టవద్దని ఏదైనా పెట్టుబడి పెట్టమని ప్రాచారమ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## మద్యానికి బానిసై ఒరిస్సా కూలీ మృతి

*చింతపల్లి,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మద్యానికి బానిసై ఒరిస్సా కూలీ మృతి చెందిన ఘటన బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి గ్రామ శివారులో గల గోదాను చక్రపాణి పామాయిల్ తోటలో కూలీగా పని చేస్తున్న ఒడిస్సా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లా,కిందగూడ గ్రామానికి చెందిన మహేష్‌చౌడి(36) మద్యానికి బానిసై గత రెండు రోజుల నుండి అధిక మోతాదులో మద్యం సేవించడంవల్ల మద్యం ప్రభావానికి లోనై వాంతులు చేసుకొని చనిపోయినట్లు ఎస్ఐ తెలిపారు.మృతుని భార్య ఐతు చౌడి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*మద్దిరాల /ఫిబ్రవరి 5 ప్రభాత వార్త:*



ఎలాంటి అనుమతులు లేకుండా మండల పరిధిలోని పీరియ తండా గ్రామ శివారు గుండా ప్రవహిస్తున్న పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నఅనకట్ల తండా, తానంచెర్ల గ్రామానికి చెందిన భూక్యా రెడ్డి ట్రాక్టర్ నెంబర్ గళీ26గరి0195,గల ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ట్రాక్టర్ యజమాని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ మల్లయ్య తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేయడానికి సోలర్ పవర్ ప్లాంట్ ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కృషి చేస్తుందని తెలంగాణ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ రెడ్‌కో మేనేజర్ మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీ లక్ష్మణ్, ఏపీడీ రేణుక దేవి, ఏఈ ప్రత్యూశ, డీపిఎం భవాణి, ఏపిఎం రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్, మాజీ ఎంపిటిసి మోడెం మల్లేషం, సీసీ పద్మ, ఆర్ఐ రాంబాబు, సీఎలు రడం కవిత, సంకటి కవిత, తోటకూరి లావణ్య, కొలువుల రాధిక తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలం

మునగాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించలేదని ఉపాధి హామీ కి నిధులు పెంచకుండా మీరు ఎలా అభివృద్ధి చేయగలరని, విద్య వైద్యం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు చెయ్యలేదని, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్ల నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు అందుకు తగినంత విధంగా నిధులు కేటాయించలేదన్నారు.



ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగానూ కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, ఆదాని, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు సభ్యులు షేక్ సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, డి వెంకట్ రెడ్డి, బి కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, యస్ పిచ్చయ్య, యన్ సైదులు, లింగయ్య, యం వెంకటాద్రి, వి వెంకన్న,యస్ నరసయ్య, జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నులి పురుగుల నివారణ పై అవగాహన

మునగాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఈ నెల 10 న నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లు అవగాహనతో పిల్లలకు నులి పురుగు నివారణ మందులు వేయించాలన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కొంకి పురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 2సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర 2 19 సంవత్సరాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400 మాత్రలు వేయించాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు, రామకృష్ణ హెల్త్ అసిస్టెంట్ ,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

మునగాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సైబర్ నెల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ క్రైమ్ ఇంచార్జ్ డిఎస్పి యస్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ మోసాల వలలో పడవద్దు అన్నారు. ప్రతి విద్యార్థి మొబైల్లకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్ వాడే సమయంలో తెలియని యాప్ ను డౌన్లోడ్ చేసుకోవద్దు అన్నారు. తప్పుడు సందేశాలు పంపవద్దన్నారు. మొబైల్ ను అవసరం మేరకే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది శివ జ్యోతి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం



సైబర్ క్రైమ్, ఓటిపి ఫ్రాడ్, కేవైసీ, డిజిటల్ అరెస్టు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ చిన్నమల్సూరు మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ పెరుగుతున్న నేపథ్యంలో అవగాహన పెంచుకొని నివారించే చర్యలు తీసుకోవాలన్నారు. ఓటిపి ఎవరికి చెప్పవద్దన్నారు. పాస్వర్డు సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. డిజిటల్ అరెస్టుపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యార్థులు ప్రజలను చైతన్య పరవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి



**కోదాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఎలాంటి రాజకీయ ప్రయోజనాలకు తావు లేకుండా కుల గణన సర్వే జరిపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాత ప్రభుత్వం అని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీసీ నాయకులు కందుల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నమీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నిష్పక్షపాతంగా కుల గనన జరిపి బీసీల సంఖ్య 56.33 శాతం అని తేల్చడం శుభ పరిణామం అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో బీసీలను 51 ఓసీలను 21 శాతంగా తేల్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 56.33 ఓసీలను 15.7 గా తెలిసి నిజాయితీని చాటుకుందని అన్నారు. బీసీల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ్ దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కె బషీర్, పట్టణ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సుందరి వెంకటేశ్వర్లు, సైదిబాబు, మాజీ కౌన్సిలర్లు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, గంధం యాదగిరి, షాబుద్దీన్, ఎస్.కె మదర్, గుండెల సూర్య నారాయణ, మైనార్టీ నాయకులు బగ్దాద్, కాంగ్రెస్ నాయకులు తుమాటి నాగిరెడ్డి, చామర్తి బ్రహ్మం, కునుగుంట్ల శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

కుల గణన చేపట్టి తీరుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసి తీరిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించి రిజర్వేషన్ల అమలుకై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో ఈ విషయమై చర్చ కూడా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించేందుకు ప్రభుత్వము సిద్ధంగా ఉందన్నారు. ఫిబ్రవరి 4 తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ నివేదిక సిద్ధం చేసి క్యాబినెట్ ఆమోదించి అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు. కొంతకాలంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో చేస్తున్న ఆందోళనలకు ప్రభుత్వము తెరదించిందన్నారు. బీసీ కులగనన, ఎస్సీ వర్గీకరణ అమలు విషయంలో ప్రభుత్వ చర్యలు చారిత్రాత్మకమన్నారు.

## బీసీలకు ప్రాధాన్యతపై హర్షం

నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుల గణన సర్వే అనంతరం రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నట్లు నిర్ధారించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు నిర్ణయించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా రాజకీయపరంగా అవకాశాలు దొరకక ఎంతో మంది బీసీలు నష్టపోయారు. వివిధ పార్టీల్లో క్రియాశీలకంగా పనిచేసినప్పటికీ ఎన్నికలు వచ్చేనాటికి టికెట్లు ఇవ్వకపోవడంతో రాజకీయంగా ఎదగలేక పోతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ 42 సీట్లు కేటాయిస్తామని ప్రకటించడంతో బీసీలు సంతోషాన్ని వ్యక్తం చేస్తుండగా ప్రతిపక్ష పార్టీలు ఆలోచనలో పడ్డాయి. ప్రతిపక్ష పార్టీలు సైతం బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించకపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే ఏమి చేయాలో ప్రతిపక్ష పార్టీలు ఆలోచిస్తున్నాయి. కాంగ్రెస్ మాత్రం బీసీలకు న్యాయం చేసేలా అడుగులు వేస్తుంది.

## నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు

నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



వేసవికాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. బుధవారం మండలంలోని తెల్లబెల్లి, ఈకే పేట గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంక్,పైపులైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కారం చేపట్టి వేసవిలో నీటి సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి,గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ ప్రవళిక,శోభన్ బాబు మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

## ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి.

*వలిగొండ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం. బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అనేది రాజ్యాంగానికి విరుద్ధమనని, మాలల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. మాలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఈ వర్గీకరణను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లో వర్గీకరణ చేయకముందే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు చూపిస్తున్నారో మాలలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని గమనిస్తున్న మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటూ వర్గీకరణ విషయంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఎలాంటి స్పష్టమైన వైఖరి తెలియజేయకపోవడం సిగ్గుచేటని, ఇకనైనా మాలలను దృష్టిలో ఉంచుకొని వర్గీకరణను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నీలం నరేందర్, ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులు కట్ట సురేష్, వలమల బిక్షపతి, జై భీమ్ సేన అధ్యక్షులు వలమల రత్నయ్య, చిత్తాపురం గ్రామ అధ్యక్షులు వలమల కృష్ణ, కట్ట దానయ్య, మద్దెల వెంకటేశం, పట్టేటి వీరయ్య, పెరుమాండ్ల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సువాలి ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



:భువనగిరి పట్టణంలోని సువాలీ ఎస్టేట్లో జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.బుధవారం ఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను, మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్, సాజిద్, సోహెల్, ఫయాజ్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



:వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డి బుధవారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం కృషి చేశామని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.విద్యారంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మెకాలం వేతనం ఇవ్వాలని, కనీస స్కేల్ ను అమలు చేయాలనీ, వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, మోడల్ స్కూల్ రాష్ట్ర ప్రధాన బాధ్యులు సిలవేరు మహేష్, జిల్లా కార్యదర్సులు జి వి రమణా రావు, జి. బాలయ్య, పి సుదర్శన్ రెడ్డి,సంగు వనిత, కె వెంకన్న, ఐ. సంజీవ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, కె. గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# తిప్పు పండు పథకాన్ని అనుబంధ కార్మికులకు వర్తింపచేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*



జియో ట్యాగింగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిప్పు పండు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకంతో మగ్గం నేత కార్మికునికి ఈ పథకం వర్తిస్తుందని గతంలో నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింప చేయాలని బుధవారం జిల్లా కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు.అనుబంధ కార్మికులైన రంగులు అద్దె కార్మికులు, నూలువడికే కార్మికులకు త్రిప్పు పండు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తూరి బిక్షపతి, జల్ది రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, నేత కార్మికులు ఎలగందుల ప్రభాకర్, పొట్ట బత్తిని లక్ష్మణ్, మార్గం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ కులగణన సర్వే బూటకం

*గరిడేపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వే పూర్తిగా అవాస్తవమని, మౌలిక సమగ్రత లేని బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం మరియు బీజేపీ జిల్లా నాయకుడు జనిగల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 గా ఉన్నప్పటికీ, తాజా సర్వేలో ఈ సంఖ్య 46 గా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభాను తగ్గించి చూపించడం హేయమైన చర్య అని మాజీ

విజయసింహారెడ్డి. మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, మాజీ సర్పంచ్

# మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి బౌతికాయానికి పలువురు నివాళులు

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఆయన బౌతికాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈనెల 6న ఆయన అంత్యక్రియలను స్థానిక హిందూ శాసన వాటికలో నిర్వహించడానికి కుటుంబ సభ్యులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే. తిప్పన విజయసింహారెడ్డి. మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకుడుకొణతం లచ్చిరెడ్డి, నారాయణ రెడ్డి, రాంరెడ్డి, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు





# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

*గుండాల ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని గుండాల మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ,ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మెనూ ప్రకారం వార్డెన్లు అందుబాటులో ఉండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, క్రమశిక్షణతో పాటు అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు వారి వారి టాలెంట్ ను బట్టి అనుకూలంగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు .వీరితోపాటు పంచాయతీ అధికారి ధనుంజయ్, వార్డెన్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దుకాణంలోకి దూసుకెళ్లిన కారు ఒకరికి గాయాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*





ప్రమాదవశాత్తు కారు దుకాణంలోకి తీసుకెళ్లగా ఒకరికి గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని సర్వీస్ రోడ్లో కారు అదుపుతప్పి దుకాణంలోకి దూసుకెల్లడంతో షాపు నిర్వాహకులు హేమంత్ చౌదరి గాయాలు కాగా వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు

# క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*



విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువును చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ సురేష్ రెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల వసతి గృహాలను బుధవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవాలని సూచించారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని తెలిపారు.

## డ్రగ్ అవేర్నెస్ అవగాహన సదస్సులో పాల్గొన్న షీ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్

నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 5





భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మంత్రి మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం నల్గొండ వారి ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ నందు డ్రగ్ అవేర్నెస్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శీ టీం భరోసా సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ పాల్గొని యువతను ఉద్దేశించి....... గంజాయి వాడుతూ లేదా రవాణా చేసిన అట్టి వ్యక్తులకు సెక్షన్ 20()(౹)౿౿ ౿,1985 ప్రకారంగా 10 సం "రాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి, కావున యూత్ చెడు దారి పడకుండా ఉండాలంటే కుటుంబం తో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. మీరు గంజాయి సేవించారా లేదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వమే ప్రతి పోలీస్ స్టేషన్ కు డ్రగ్ కిట్టు ఏర్పాటు చేసిందని. ఆ కిట్టుతో పరీక్ష నిర్వహిస్తే 22 రకాలు డ్రగ్స్ బయటపడతాయని అన్నారు. ఎక్సైజ్ ఎస్సై విజయ్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూత్ కోఆర్డినేటర్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, పెరిక సంపత్ కుమార్ ,కొండ నాయక్, ప్రసాద్, బాబురావు, ఎన్సిసి 31 బెటాలియన్ క్యాడెట్స్, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల యువతి యువకులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో వైభవంగా కొనసాగుతున్న బ్రహోత్సవాలు

### శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ఘనంగా దుర్గా హోమం





**కట్టంగూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయంగా ప్రసిద్దికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా భీష్మాష్టమిని పురస్కరించుకోని బుధవారం దుర్గా హోమం వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాసశర్మ శశిరేఖల అధ్వర్యం లో లక్ష్మీదేవి, దుర్గామాత అమ్మవార్లకు అభిషేకాలను మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. అలాగే అమ్మవారికి మంగళహారతి పాటలు పాడారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్య క్రమంలో ఆలయ ఛైర్మన్ రెడ్డిపల్లి మనోహర్ రమణ దంపతులు, సీనియర్ జర్నలిస్ట్ పోగుల నగేష్ ఉమాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు రామడుగు శశిరేఖ, కడవేరు క్రిష్ణవేణి, ఇల్లెందుల మణెమ్మ, ఇల్లెందుల సంధ్య, కొత్త శోభ, కొంపెల్లి మంగమ్మ, దోరెపల్లి పద్మ, గుండు స్వరూప, చెవుగోని లక్ష్మీ, గుండు సంధ్య, చెరుకు శంకరమ్మ, లింగంపల్లి ఎల్లమ్మ, పోగుల పూలమ్మ, మూడుదుడ్ల అండాలు, సంతోషి, మీలా పావని, గాదగోని సంధ్య, ఇల్లెందుల రాంమూర్తి పోగుల చంద్రయ్య, కోమటి భాస్కర్, సీనియర్ జర్నలిస్టులు ఇల్లెందుల గోపీనాథ్, ఒరుగంటి రమేష్, రెడ్డిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన విధానానికి నిరసనగా బుధవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మాల మహానాడు నార్కట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరయిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా 2011 ఎస్సీ జనాభా ని తీసుకొని వర్గీకరణ చేయడం భావ్యం కాదని ప్రస్తుత లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇతర ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తెలంగాణలో కూడా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 18 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పున: పరిశీలన చేసి మాలలకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు మాదాసు నరేష్, యనమల్ల కిరణ్, రామలింగం, బాజ హేమంత్, దాసరి నరేందర్, ఈసం మల్లయ్య, బిట్టు ,నరసింహ, మాదాసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మినీ శ్రీశైలం చెర్వుగట్టు

### అత్యంత పవిత్రమైన రామలింగేశ్వరుని ఆలయం



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరుని దేవాలయం అవతటి పవిత్రత కలిగి మినీ శ్రీశైలంగా ప్రాశస్త్యం పొందుతున్న దివ్యమైన క్షేత్రమని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంగరంగవైభవంగా నిర్వహించిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి దంపతీ సమేతంగా హాజరయి స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరుని సన్నిధిలో కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించే అవకాశం తనకు లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాని ఆయన అన్నారు. ఆ సమయంలో తనకు కలిఇన ఆధ్యాత్మిక అనుభవం ఎంతో గొప్పదని తన్మయత్వాని లోనయ్యానని అన్నారు. 9 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ అభివృద్ధికి త్వరలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి ద్వారా నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని అన్నారు.

## నల్లగొండ వార్త



## ఇంటర్ ప్రయోగ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జరుగుతున్న వార్షిక ప్రయోగ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని డీఈసీ సభ్యులు ఇస్మాయిల్ పరీక్షా కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. బుధవారం స్థానిక శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని డీఈసీ సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరిశీలించారు. వారివెంట స్క్వాడ్ సభ్యులు నుస్రత్ జాన్, జఫీరుద్దీన్, శ్రీనివాస్, శిరీష, కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, యర్రమాద గోవర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

## బీసీలను అణచివేసే కులగణన సర్వే

### ఉమ్మడి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కో కన్వీనర్ యర్కల మల్లేష్ గౌడ్



**కట్టంగూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కుల గణన సర్వే పూర్తిగా బీసీలను అణచివేసే విధంగా ఉన్నదని ఉమ్మడి నల్గొండ జిల్లా బిసి రాజ్యాధికార సమితి కో కన్వీనర్ యర్కల మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన ను సర్వే ఫలితాలు తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గిందని చూపడం పై ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కో కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతం గా ఉన్నట్టు పేర్కొన్నారు ప్రస్తుతం కుల గణనలో బీసీల జనాభా 46. 25 శాతం చూపించేంది ఏమిటదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసి,ల జనాభా పెరుగుదలతో బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటదని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు. బీసీ జనాభాను ఈ సర్వేలో తప్పుడు తడకలుగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంఖ్యలు తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కులను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన మండి పడ్డారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి పూర్తి పారదర్శకతతో నిజమైన ఘనంగాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేద ప్రజలు ప్రభుత్వ సంస్థల మీద కంటే ప్రైవేట్ సంస్థల మీదనే ప్రేమ ఎక్కువ ఉంది

జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5** నకిరేకల్ ఎన్ఆర్ భవనము లో సిపిఐ(ఎం)నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనిది ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు మరియు కేంద్ర బడ్జెట్లో పెట్టుబడి దారులు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలిచ్చి, సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు తగిన బడ్జెట్ కేటాయించకుండా దేశ సంపదను లూటీ చేస్తూందని రాయితీలిచ్చి, సంపద సృష్ట అన్నారుప్రభుత్వ సంస్థలని ప్రవేటుపరం చేస్తూ పెట్టిన బడ్జెట్ గా ఉందని ప్రభుత్వానికి పేద ప్రజలు ప్రభుత్వ సంస్థల మీద కంటే ప్రైవేట్ సంస్థల మీదనే ప్రేమ ఎక్కువ ఉన్నట్టుగా కనబడుతుందన్నారు కార్మికుల హక్కుల హరించే విధంగా ఉన్న 4 లేబర్ కోడ్



లను రద్దు చేయాలని కనీస వేతనం రూ. 26000 నిర్ణయించాలని స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకం 200 రోజులకు పెంచాలని పథకన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని పార్లమెంట్ లో కనిస మద్దతు ధర చట్టం చెయ్యాలని అన్నారు రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రం పేరు కూడా పలకలేని పరిస్థితిలో ఉన్నామని బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలని ప్రవేట్ పరం చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు అర్థం అవుతుందని రానున్న కాలంలో దేశంలో ప్రభుత్వ సంస్థలని పూర్తిగా ప్రైవేటీకరణ వైపు అడుగులు వేసే విధంగా ఉందన్నారు. ..ఈ కార్యక్రమంల నకిరేకల్ కేతేపల్లి కట్టంగూర్ చిట్యాల శాలిగౌరారం మండల కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్ లోర్డు మారయ్య పింజర్ల సైదులు అవిశెట్టి శంకరయ్య చలకాని మల్లయ్య మండల కమిటీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు వంటపాక వెంకటేశ్వర్లు చెన్నబోయిన నాగమణి ఒంటెపాక కృష్ణ కోట లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# విశ్వవిద్యాలయ సెక్యూరిటీ ఆఫీసర్ అకాల మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ అధికారి రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ సిలువేరు నరసింహ అనారోగ్య కారణంగా ఈ నెల ఒకటవ తేదీన మృతి చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ బుధవారం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి నరసింహకు నివాళులర్పించారు.ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ తన వ్యక్తిత్వం, పని , పని విధానంతో అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందిన నరసింహ్మ చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే యూనివర్సిటీ నిర్వహణలో సహాయకారిగా ఉన్న విలువైన మానవ వనరుగా ఉన్న అధికారిని కోల్పోవడం బాధాకరం అన్నారు.

# హైవేపై అగ్ని ప్రమాదం... ప్రయాణీకులు సురక్షితం

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి శివారులోని 65 నెం జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ప్రయాణీకులతో వెళుతున్న ఆటో పూర్తిగా దగ్ధమయ్యింది.ఆటో డ్రైవర్ ముందస్తుగా గమనించడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణీకులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.ప్రయాణీకులతో వెళుతున్న ఆటో నార్కట్‌పల్లినుండి చిట్యాల వైపుకు వెళ/తున్న మార్గమధ్యలోని ఆర్‌పిసిఎల్ కంపెనీ సమీపంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ అరగంట సేపు స్థంభించిపోయింది.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియకుండా గోప్యంగా ఉంచుతున్నారు.

# బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 9 లక్షలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



అంగరంగ వైభవంగా నిర్వహించిన పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణ ఉత్సవాలకు వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలు,స్వామి వారి కళ్యాణ కట్నాలను సాయంత్రం లెక్కించగా రూ.8,89,445.00 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల ముఖ్య అధికారి కృష్ణ,ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్,దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.భాస్కర్,డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి,బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి సిబ్బంది,వివిధ దేవాలయాల నుండి డిప్యుటేషన్‌పై వచ్చిన ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంజియూలో అధికారుల పదవీకాలం పొడిగింపు....

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న కొందరు అధికారుల పదవీ కాలాన్ని పొడిగించాలని, ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ సూచనలమేర రిజిస్ట్రార్ ఆచార్య అలవాలా రవి ఉత్తర్వులు జారీ చేశారు.పరీక్షల నియంత్రణ అధికారిగా సేవలందిస్తున్న డా జి ఉపేందర్ రెడ్డి ని మరో ఏడాది, ఐ క్యు ఏసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, ఆడిట్ సెల్ అడిషనల్ డైరెక్టర్ గా డా వై జయంతి నీ మరో ఏడాది కొనసాగించడమే కాఉకండా జయంతిని కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఆచార్య అలువాల రవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# అవగాహన కార్యక్రమాలు

*నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:*

నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి ఆశా కార్య కర్తలకు అవగాహన కార్యక్రమాలను త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచిస్తున్నారు. ర్యాలీలు తీసి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈనెల 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వరకు వయసు ఉన్న పిల్లల్లో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా నులిపురుగులు సంక్రమిస్తాయన్నారు. వీటి నివారణకు ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయాలని సూచిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. వైద్యశాఖ ఆదేశాల మేరకు నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమాల విజయవంతంకి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




# ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లపు ముఖేష్ గత కొంత కాలంగా పేగుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్సకు చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆగ్రామ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమ వీపీ అజయ్ కుమార్ బుధవారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మనోధైర్యాన్ని కల్పించారు. వైద్యం కోసం పరిశ్రమ తరుపున రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సదన్ బాబు, నర్రా మోహన్ రెడ్డి, సాగర్ల నరేష్ యాదవ్, మేడి హరికృష్ణ, తిరుమలేష్, చుక్క రాజు, మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య దశదినకర్మకు కుటుంబ సభ్యులకు 75 కిలోల బియ్యం అందజేత

నమాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా దినకర్మల గాను తన వంతు సహాయంగా 75 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం నాయకులు సిలువేరు ప్రభాకర్, సీనియర్ మాజీ ఎంపిటిసి గోనే నరసింహారావు, పిఎసిఎస్ డైరెక్టర్ జిల్లా నరసింహ, మాజీ సర్పంచ్ జిల్లా వెంకటయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వనం చంద్రరావు, డీలర్ వెంకన్న, జిల్లా డాకయ్య, జిల్లా నాగయ్య, జిల్లా సైదులు, జిల్లా శ్రీను, అయినాల శ్రీను, జిల్లా ప్రభాకర్, జిల్లా కరుణాకర్, చింతామల్ల సుధాకర్, పందిరి సాగర్, జిల్లా పల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# గృహ హింస చట్టాలపై అవగాహన సదస్సు

*చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని కోనాపురం అక్కల్‌చెడ గ్రామాల్లో గృహహింస వరకట్న వేదింపుల చట్టాలపై గురువారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ వరంగల్ సఖి సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మహిళలు, తరలి వచ్చారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం వర్కర్లు తిరుమల, స్వప్నలు మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను వారికి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో గృహహింస వరకట్న వేదింపులు ఉండటం దురదృష్టకరమన్నారు. సమస్యను ప్రాథమిక దశలోనే అంతమొందించాలన్నారు. దీనిపై మహిళలు, యువతులు, మరింత చైతన్యవంతం కావాలన్నారు. ఇవే కాకుండా ఎలాంటి అత్యవసర సమస్యలు వచ్చినప్పుడు 100, 181, 1098, 14567 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఓలు రమేష్, మహేందర్, అంగన్వాడీ టీచర్లు, కవిత, పాల్గొన్నారు.

# ఉత్సవాలను తిలకిస్తున్న భక్తజనం

మంగళసూత్రాలను భక్తులకు చూపిస్తున్న అర్చకులు
కళ్యాణ మండపంలో వేంచెసిన స్వామి అమ్మవార్లు
పట్టు వస్త్రాలు,తలంబ్రాలను తెస్తున్న ఎమ్మెల్యే దంపతులు
తలంబ్రాల దృశ్యం
భక్తజనసంద్రంగా మారిన చెర్వుగట్టు
జనసంద్రాన్ని తలపించిన మూడు గుండ్లు
అణువణువు శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టుఆదిదంపతుల
కళ్యాణం కమనీయం..కడురమణీయం
కన్నులవిందుగా లయకారుని దివ్యకళ్యాణోత్సవం
ప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే,అధికారులు





**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త**

తెలగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న సుప్రసిద్ధ శైవ క్షేత్రం జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా బుధవారంతెల్లవారుఝాము బ్రహ్మ ముహూర్తంలో ఆదిశక్తి పార్వతీ దేవి లయకారుడు పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం శైవాగమ శాస్త్ర ప్రకారంగా వైభవంగా కన్నులవిందుగా నిర్వహించారు.తెల్లవారుఝామున నయనానందకరంగా వివిధ రకాల పూలు మరియు విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో భక్త జనుల శివనామస్మరణల మధ్య అర్చకులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, డా॥నీలకంఠశివాచార్య మరియు ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మల పర్యవేక్షణలో అద్భుతమైన కళ్యాణ ఘట్టాన్ని భక్తజనలు తిలకించి ఆనందించారు.స్వామి వారి కళ్యాణ ఉత్సవాన్ని చూడడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు తరలివచ్చివేడుకలలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు.కళ్యాణ ఘట్టానికి ముందు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు శైవాగామన శాస్త్రాల ప్రకారం నిర్వహించారు.స్వామివారి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా బుధవారం తెల్లవారుజామున స్వామి వారిని నంది వాహనంపై, అమ్మవారిని ముత్యాల పల్లకిలో భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు నడుమ ప్రధాన ఆలయం నుంచి కళ్యాణ మండపం వద్దకు మాడవీధులలో తీసుకు వస్తున్న సందర్భంగా కళ్యాణ తంతులో ముఖ్యగట్టమైన ఎదుర్కోలు కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా స్వామివారి తరుపున కొందరు భక్తులు అమ్మవారి తరఫున కొందరు భక్తులు తమ ఇంట్లో పెళ్లి జరుపుతున్న భావనతో బందు వర్గాల ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి పరవశించిపోయారు.పల్లకి ఊరేగింపు సేవతో స్వామి అమ్మవార్లు మండపానికి చేరుకున్నారు, వధూవరుల అలంకారాలలో పార్వతీ పరమేశ్వరులు కనులవిందుగా భక్తులకు దర్శనమిచ్చారు.కళ్యాణ ఉత్సవసమయంలోని ప్రతి ఘట్టాన్ని కూడా అర్చకులు కూలంకశంగా వివరించి రమణీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తజనుల హరనామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది.ఒక వైపు వేదమంత్రాలతో కళ్యాణ ఘట్టాలను వివరిస్తుండగా మరో వైపు శివసత్తుల , భక్తుల శినామస్మరణలు భజనలతో గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో మానసిక ప్రశాంతతను కలిగించేవిధంగా మారింది.ఆదిదంపతులకు ప్రభుత్వం నుండి పట్టువస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలను స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు,బ్రహ్మోత్సవాల అధికారి కృష్ణతో కలిసి సమర్పించారు.వేద పండితులు స్వామివారి కళ్యాణానికి సకల దేవతలను ఆహ్వానించిన అనంతరం కళ్యాణ తంతు నిర్విఘ్నంగా జరగాలనే కాంక్షతో ఆ గణనాధునికి పూజలు చేశారు. హాజరైన భక్తులందరి చేత గణపతి పూజ నిర్వహించడం గమనార్హం అనంతరం కళ్యాణ తంతులో భాగంగా స్వామి వారి కాళ్లు కడుగు కార్యక్రమం తదుపరి కన్యాదానం అనంతరం జీలకర్ర బెల్లం తంతు నిర్వహించారు. అనంతరం నూతన వధూవరులు అయినా స్వామి అమ్మవార్లను ఒకరికొకరిని అద్దంలో చూపిస్తూ పరిచయం చేశారు. తదుపరి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తూ ఓం నమశ్శివాయ అంటూ శివనామస్మరణలు చేస్తూ తన్మయత్వంతో పరవశించిపోతుండగా ప్రధానార్చకులు అమ్మవారి మాంగళ్యాన్ని భక్తులకు చూపించి కళ్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు.కళ్యాణ ఉత్సవం తిలకించి స్వామి కృపకు పాత్రులు కావడానికి అశేషంగా తరలి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు తలంబ్రాలను సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాన్ని తిలకించేందుకు చలిని కూడా లెక్కచేయకుండా అనేకమంది భక్తులు మంగళవారం రాత్రి కల్లా గట్టు చేరుకుని మంచును కూడా లెక్కచేయకుండా శివున్ని తలచుకుంటూ కళ్యాణ ఘట్టం కోసం ఎదురుచూశారు.ఉత్సవ పర్యంతం భక్తి పారవశ్యంతో భక్తులు పులకించి తరించారు.ఉత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో భద్రతా దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసి కళ్యాణ ఉత్సవాలను శాంతియుంగా నిర్వహించారు.అదే విధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అధికార యంత్రాంగం, ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.కార్యక్రమాలలో నల్లగొండ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,నార్కట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు లతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,వివిధ శాఖల సిబ్బందితోపాటు, నాయకులు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జెర్రిపోతుల భరత్, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, సాగర్ల సైదులు, నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, దూదిమెట్ల స్రవంతి, గడ్డం పశుపతి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరేష్ ,సిబ్బంది,పోలీసు సిబ్బంది,దేవస్థాన సిబ్బంది మరియు అశేష భక్తజనులు పాల్గొన్నారు.



**పటిష్ట బందోబస్తు -** కళ్యాణ మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ముఖ్యంగా కళ్యాణం అనంతరం కళ్యాణమండపంలోకి చొచ్చుకుని వచ్చే భక్తులను నివారించడంలో పోలీసులు అద్భుతంగా పని చేశారు. భక్తుల కోరిక మేరకు వారు అందించిన తలంబ్రాలను స్వామివార్లకు సమర్పించి ప్రశంసలు పొందారు.





**మళ్లీ మోరయించిన సౌండ్ సిస్టం:** బ్రహ్మోత్సవాలలో ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టం మంగళవారం ప్రారంభ కార్యక్రమంలో అనేకసార్లు మొరాయించడంతో తీవ్ర ఇబ్బందులకు గురైన వేద పండితులు బుధవారం కళ్యాణ నిర్వహణ సమయంలో సైతం పలుమార్లు సౌండ్ సిస్టం తో ఇబ్బంది పడ్డారు.



ఏదిఏమైనా పెరుగుతున్న క్షేత్రప్రాశస్త్యానికి తగినట్లుగా ఆలయఅభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి ప్రభుత్వం క్షేత్ర అభివృద్ధికి సహకారం అందించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బ్రహ్మోత్సవాలలో నేడు .....

తెల్లవారు ఝామున శేషవాహనముపై సేవా కార్యక్రమం, గవ్యాంత మార్జనలు, సూర్య నమస్కారాలు, రుద్రహోమం, సరస్వతీ పూజ, ఆంజనేయస్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, దీక్షా హోమము, శ్రీ సూక్త హోమములు,

రాత్రి తెల్లవారితే శుక్రవారం " శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు", పర్వతవాహన సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.భక్తులు ,అధికార యంత్రాంగానికి, పోలీసులకు సహకరిస్తూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.



## ట్రాన్స్ జెండర్స్ కు ప్రాధాన్యత కల్పిస్తాం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

ట్రాన్స్ జెండర్లుకు అన్ని చోట్ల ప్రాధాన్యత కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా లోని ట్రాన్స్ జెండర్్ల సమస్యల గురించి అధికారులతో, ట్రాన్స్ జెండర్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సమస్యల పరిష్కారానికి జిల్లా సంక్షేమ అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించటం జరిగిందని ట్రాన్స్ జెండర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా సంక్షేమ అధికారికి తెలియజేయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ లు ఆధార్ కార్డులో మార్పులు చేయుటకు ప్రత్యేక క్యాంప్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఈ డి యం ని ఆదేశించారు.ట్రాన్స్ జెండర్లు తమ గుర్తింపు కార్డుల కోసం నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ అనే పోర్టల్ ద్వారా



ఆన్ లైన్ లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పరిశీలన తదుపరి జిల్లా కలెక్టర్ గుర్తింపు కార్డులు జారీ చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు ,లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ , సి డి పి ఓ రూప, మిషన్ శక్తి కో ఆర్డినేటర్ చైతన్య,మున్సిపల్ సిబ్బంది , మెప్మా అధికారులు, ట్రాన్స్ జెండర్ లీడర్ బానోతు శ్రీ లేఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

*బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*

లక్ష డబ్బులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం లక్ష్యం డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం టీ షర్ట్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకై పోరాడుతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ కుల గణన బిల్లుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలియజేశారు. లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,



నెల్లుట్ల సుధాకర్, ఉప్పలంచి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సోమారం చంద్రయ్య, నాయకులు సోమారం శంకర్, చిలక మారి బసవయ్య, మద్దూరి జంగయ్య, బింగి శ్రీనివాస్, దేవరకొండ శ్రీనివాస్, పొట్ట నరసింహ్మా, మంచాల నరహరి, మంచాల అనిల్ కుమార్, మొగిలిపాక సత్తయ్య, పొట్ట వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పొట్ట మహేష్, దేవరకొండ రమేష్, మునిగళ్ళ కృష్ణ, గోసుకొండ మహేష్, మద్దూరి సుదర్శన్, బింగి నరసింహ్మా,బింగి మైపాల్, జేరిపోతుల నరసింహ్మా, బింగి కుమార్, కాడిగళ్ల బాబు, పెరుమాండ్ల పరమేష్, పొట్ట నరసింహ్మా, మంచాల దామోదర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ు పాల్గొన్నారు.

## కాలనీ వాసులుకు మిషన్ భగీరథ తాగునీరు అందించాలి

*రామన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీ వాసులకు మిషన్ భగీరథ తాగునీరు అందించాలని సిపిఎం నాయకులు కందుల హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీ సందర్శించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అడిగే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పద్మశాలి కాలనీలో మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని, కాలనీ ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వేసవిలో ఎండలు తీవ్రతమవుతాని వేసవిని దృష్టిలో పెట్టుకొని, మైనార్టీ కాలనీలో ఉన్న ట్యాంక్ పైప్ లైన్ లీకేజీలను గ్రామపంచాయతీ అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించి కాలనీ ప్రజల ఇబ్బందులు తొలగించాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల



కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, గొరిగే సోములు, పల్లె సత్యం, అప్పం సంతోష్, గంజి అశోక్, కుందూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి 24 వరకు శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*

మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుండి 24 వరకు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కలిసి బ్రహ్మోత్సవాలపై చర్చించి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరిగేందుకు ఎమ్మెల్యే సహాయ సహకారాలు కోరినారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందిగారి బస్వయ్య, ఆల్వ రామకృష్ణారెడ్డి, యర్రబొతు శ్రీనివాసరావు, ఆల్వ వీరారెడ్డి, ఆలేటి రాంకొండల్, బుర్రి బాల్ చందర్ గౌడ్, తంతరపల్లి ప్రదీప్



గౌడ్ దాసరి బస్వయ్య, కుంభం సుభాష్ గౌడ్, ఆల్వ బలవంత్ రెడ్డి, ఆలేటి బలరాం ఆల్వ గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటెశ్, వంటల శ్రీ శైలం, కొమ్మగొని బాస్కర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

*గరిడేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామ శివారులో ఉన్న అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. మిర్యాలగూడ కోదాడు హైవే రోడ్డుపై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తులతో కలిసి ఆయన బుధవారం గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ హైవే రూట్‌లో అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, గత ఏడాది కాలంలో 13 ప్రమాదాలు చోటుచేసుకోగా, 9 మంది మృతి చెందారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కీసర నాగయ్య, దేవవరం సైదిరెడ్డి, గోపతి వీరయ్య, ఎర్రగుంట్ల మాదారు, కడప పెంటయ్య, సంద్ర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలించిన అధికారులు

*మిర్యాలగూడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో కోదాడ జడ్చర్ల హై వే నిర్మాణంలో సందర్భంగా కనిపించకుండా పోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ వెలికి తీసే పనులను ప్రజారోగ్య శాఖ బుధవారం చేపట్టింది. రోడ్డు నిర్మాణ సమయంలో హై వే అధికారులు నీటి సరఫరా పైప్ లైన్లు, బిఎస్ఎన్ఎల్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్, పైపు లు ధ్వంసమయ్యాయి. అండర గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ ధ్వంసం, కనిపించకుండా పోయాయి. వీటిని తిరిగి కనుగొని నిర్మాణం చేసేందుకు ప్రజారోగ్య శాఖ మెటల్ డిటెక్టర్ కనుగొంటున్నామన్నారు. సుమారు 10 నుండి 20 వరకు మ్యాన్ హోల్స్ ఉంటాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకొని కారణంగా పూడి పోయాయని సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కింద తాళ్లగడ్డ వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) పరిశీలించి మాట్లాడుతూ త్వరలో ప్రారంభిస్తామన్నారు. రెండో 6 ఎంఎల్డి ఎస్టీపినీ త్వరలో నిర్మిస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ను మరో 90 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి మరో 10 ఎంఎల్డి సామర్థ్యం కలిగిన నీటి సరఫరా కోసం 90 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మనోరమ, వెంకన్న ఎఇఇ సాయితేజ, సైట్ ఇంజనీర్ దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు



## విద్యార్థులకు సోషల్‌మీడియా మోసాలపై కళాజాత

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి05, ప్రభాతవార్త:*



యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తు ను కోల్పోవద్దని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. మండలంలోని లింగగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బుధవారం సైబర్ నేరాలు, ఆన్‌లైన్‌బ్యాంకింగ్‌మోసాలు , రోడ్డు ప్రమాదాలు , సోషల్‌మీడియా మోసాలు తదితర అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో సిఐ చరమంద రాజు అధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ గుట్కా నియంత్రించటానికి పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి మత్తుమందుల బారిన పడొద్దని దానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని వివరించారు. విద్యార్థులు ఇంటర్నెట్ ద్వారా ఆన్ లైన్ క్లాసులు హాజరైనప్పుడు సైబర్ నేరగాళ్ళు పలు రకాలు గా మోసం చేయటానికి ప్రయత్నిస్తుంటారని వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు . బ్యాంక్ ఖాతా, ఏటిఏం కార్డ్, ఓటిపి వివరాలు పరిచయం లేని వారికి , సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు . వాట్సాప్ మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ లు ఓపెన్ చేసి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని చెప్పారు . యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని సోషల్ మీడియా లాగిన్ లకు రక్షణగా స్ట్రాంగ్ పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు . సైబర్ మోసగాళ్ల బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. విద్యార్థినులను , మహిళలు ను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకొని పాటించాలని , అతివేగం తో ప్రయాణించవద్దన్నారు . డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపకూడదని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని చెప్పారు . అనంతరం పోలీసు కళాబృందం సభ్యులు సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఏం శ్రీనివాసు , ఏఎస్ఐ రమేష్ , శ్రీనివాసరెడ్డి,జహీరుద్దీన్, గురువయ్య, కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య ,గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అనర్హుల ప్రమోషన్లపై చర్యలు

## -ధర్నా విరమించిన 327 యూనియన్ నేతలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న లైన్‌మెన్‌కు, ఇతరులకు రూల్స్ కు విరుద్ధంగా ప్రమోషన్లు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ ఉద్యోగుల సంఘం(ఐఎన్‌టియుసి)327 అధ్వర్యంలో బుధవారం స్థానిక డిఈ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదే విషయమై డిఈ శ్రీనివాసాసుధీర్‌కుమార్‌స్పందిస్తూ..సదరు లైన్‌మెన్ శ్రీనివాస్‌పై వచ్చిన విజిలెన్స్ రిపోర్టుపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, ప్రమోషన్ల విషయంలో రూల్స్‌ను పాటిస్తామని వెల్లడించారు. దీంతో డిఈ హామీ



మేరకు ధర్నాను విరమించినట్లు సంఘం డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనేయులు, ఎస్‌కె అబ్దుల్‌పాషా, సత్తార్, కోటేష్‌రావు, గోపాల్‌రెడ్డి, శ్రీరాములు, రమణారెడ్డి, రవినాయక్, కొండల్, కుమార్, సైదులు, శ్రీధర్‌రెడ్డి, రవిందర్, పి.వెంకటేశ్వర్లు, ముత్యాలు, హరికృష్ణ, వెంకట్‌రెడ్డి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణతో సహా బడుగు బలహీనవర్గాల సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయమనిజిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ అనుకూలంగాఅసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకున్నందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ సంఘాల అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వర్గీకరణ అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడంతో మాదిగలకుఅన్యాయం జరిగిందన్నారు. 30 ఏళ్ల మాదిగ హక్కుల పోరాట సమితికి ఇచ్చిన హామీ అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి చిరుమర్రి కృష్ణయ్య, పార్టీ జిల్లా కిసాన్‌సెల్



అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతలకొప్పుల సైదులుమాదిగ, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులుకాకునూరి బసవయ్యగౌడ్, ఉబ్బపల్లి కాశయ్య, సలీం, అరీఫ్, ఊర రామకృష్ణ(అర్‌కె), రాజశేఖర్, పుట్టపాక బిక్షం, దైద రవి, దైద సురేష్, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్, వెంకటేష్, లింగానాయక్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త.*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడారు,బుధవారం నాడు మండల కేంద్రములో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు.పేదల సంక్షేమానికి పెద్దపీట వేయకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంది అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలకు మినహా మిగతా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు.వ్యవసాయం,యువతకు ఉపాధి, విద్యా,వైద్య రంగాలకు బడ్జెట్ లో సరిగ్గా నిధులు కేటాయించకపోవడం సామాన్య ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి



లేదని ప్రజలంతా అర్థం చేసుకోవాలన్నారు.ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు.ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ కాబట్టి ప్రజలందరూ ఈ బడ్జెట్ ను వ్యతిరేకించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు బొమ్మకంటి అంజయ్య,ఊరుగొండ శ్రీను,అయితగాని విష్ణు,జూకూరి నాగయ్య నాయకులు మునగాల నారాయణ రెడ్డి,ఎలిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ ద్వారా నీరు చేరేందుకు చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*



బునాది గాని కాలువ ద్వారా నీరును మగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాలకు చేరేందుకు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బునాదిగాని కాలువ ద్వారా నీరు అందకపోవడంతో రెండు గ్రామాల పరిధిలోని సుమారు 150 ఎకరాల వరి పైరు ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉన్నదని తెలిపారు.బునాదిగాని కాలువలో గుర్రపు డెక్క ఆకు అధికంగా ఉండడం వల్ల పైనుండి కాలువ ద్వారా వచ్చే నీరు రావడంలేదని దీంతో రెండు గ్రామాల పరిధిలోని కాలువలు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి నెలకొని ఉన్నదని తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా గుర్రపు డెక్క తొలగించే కార్యక్రమం చేపట్టే వారిని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుర్రపు డెక్క తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి కాలువలో ఉన్న గుర్రపు డెక్క ఆకులు తొలగించి కాలు ద్వారా నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## భద్రావతి భావన ఋషి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*రామన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామంలో శివ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల స ంద ర్భంగా శ్రీ భద్రావతి భావన ఋషి రథోత్సవంలో బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను పద్మశాలి సంగం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అప్పం రామేశ్వరం, దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, వనం చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు బడుగు రమేష, పున్న వెంకటేశం, అప్పం శ్రీనివాసు, జెల్లా శ్రీనాథం, పున్న అమరేందర్, పున్న ధనుంజయ, పున్న రామలక్ష్మయ్య, మిరియాల రామలింగం, భారత మృత్యుంజయ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శన వాయిదా

*రామన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే మాదిగల లక్ష డప్పుల వేల గొంతుల మహా సాంస్కృతిక ప్రదర్శన మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజివి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో 32 లక్షల పైగా ఉన్నటువంటి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిషన్ సిఫారసు చేసిన కులాల కేటాయింపు సరిగ్గా లేదని దాన్ని సవరించి మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మహా ప్రదర్శన తేదీని త్వరలోనే ప్రకటించడం జరుగుతుంది అన్నారు.

## మిర్యాలగూడ

## క్షతగాత్రుడికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుమలగిరి(సాగర్) మండలంబ ోయగూడెం గ్రామానికి చెందిన సత్యంరెడ్డిని బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి పరామర్శించారు. సత్యంరెడ్డి అరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## మండలంలో 55962 మంది ఓటర్లు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



కొత్త ఓటర్ల వివరాలు అనుసంధానం చేసిన తర్వాత మిర్యాలగూడ మండలంలో మొత్తం 55962మంది ఓటర్లుగా నమోదైనట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ తెలిపారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో అనుబంధ జాబితా ప్రదర్శించి మాట్లాడారు. మండలంలో మగ ఓటర్లు-27,488, మహిళా- ఓటర్లు 28,467, ఇతరులు-7 కలిపి 55962 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. వార్డుల వారీగా జాబితాలో అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఅర్ఎస్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మట్టపల్లి సైదులుయాదవ్, జంగిలి రవికుమార్‌యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, కార్యాలయపర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ వేణు, సిబ్బంది నారాయణదాస్ మణి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ నిర్వహణ కోసమే డ్రోన్ సర్వే

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ పక్కాగా నిర్వహించడం కోసమే డ్రోన్ సర్వే కి ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో చేస్తున్న సాటిలైట్ సర్వేను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. 14 బృందాలు సర్వేలో ఉంటాయని తెలిపారు. ల్యాండ్ రికార్డ్స్, రెవిన్యూ, మునిసిపల్ శాఖలు సమన్వయతో చేస్తున్న సర్వే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. పట్టణాన్ని మినిమం సర్వ్యాట్, ఓపెన్ సర్వ్యాట్, ప్రజెంట్ సర్వ్యాట్ గా గుర్తించి బ్లాక్ మ్యాప్ రూపొందించనున్నట్టు పేర్కొన్నారు. కొత్తగా టీ సర్వే నంబర్లతో పాటు ఇంటి నంబర్లు కూడా మారుతాయని తెలిపారు. బఫర్ జోన్ తో సహా సర్వే నెలాఖరులోగా సర్వే పూర్తి చేసి మార్చి నెలలో డ్రోన్ సర్వేకి సంసిద్ధం కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, డిఇ వెంకన్న, టిపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్వీ అసోసియేట్స్ ప్రతినిధి ప్రవీణ్ ఉన్నారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా ఎంఆర్‌పిఎస్ సూర్యాపేట జిల్లా కార్యాలయాన్ని ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నారని ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. త్వరలోనే వర్గీకరణ జరిగి



ఎసీ ్స ఉప కులాలందరికీ న్యాయం జరగనుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదెరమేష్, నాయకులు పడిశాల రఘు, వెంకట రత్నం,చింతిర్యాల బాలచంద్రుడు,మంద భిక్షం,బీమపంగు శ్రీను,మేరిగ మట్టపల్లి,ఇరుగు ప్రభు,అరుణ్,విజయ్,కొమ్ము మహేష్, కాంపాటి సందీప్,బయ్యారపు రవీందర్,ఆర్.శా ్యమ్,గరిడేపల్లి శ్రీను,విజయ్,పిట్ట పిచ ్చయ్య మాదిగ,మెరిగ మట్టపల్లి మాదిగ

## బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ లు కల్పించాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పిం చాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజ య నాయుడు అన్నారు. బుధ వారం హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు బీసీ హక్కు ల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50 చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీ వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోటతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతున్న కేంద్రం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన బీసీ జనాభా 56 గా ముస్లింల తో కలుపుకొని ఉందని జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56 రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహిం చాలని కోరారు. బడ్జెట్లో కూడా నిధులు జనాభా దామాషా ప్రాతిపదికగా కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలను వృత్తి కులాల దారులందరికీ అందించాలని ఆయన కోరారు బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొం దించి అమలుచేయాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యం గా అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్య క్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వ ర్లు,బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దొంతగాని సత్య నారాయ ణ, గోపన బోయిన వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ జక్కుల అంజ య్య, కర్నే శ్రీని వాస్ జక్కుల రమణ పాల్గొ న్నారు

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 5*

: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు పత్తిపాటి విజయ్ అన్నారు..బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు కృతజ్ఞతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆదేశానుసారం నిర్వహిస్తూ విజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్ లోని కేటాయింపులను కొనియాడుతూ, మధ్యతరగతి మరియు ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 7,00,000/ నుండి 12,00,000/ వరకు పన్ను రాయితీని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.,



## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవా రం సందర్భంగా గణపతిస్వామివారికి హోమము లు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తండాల్లో పురవీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

*మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



మండలంలోని హేమ్లతండాలో బుధవారం పురవీధులు, మురికి కా లువల పరిశుభ్రత పనులను ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ తండాల్లో పురవీధులు, మురికి కాలువల పరిశుభ్రతకు అధిక ప్రా ధాన్యత ఇస్తున్నామని అన్నారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించా లని కోరారు. వీధిలైటు ్లు, త్రాగునీరు, పరిశుభ్రత పట్ల గ్రామ పంచాయితీల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిశెట్టి నాగేంద్రబాబు తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల ప్రజలకు త్రాగు నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ

*మేళ్లచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

మండలంలోని మంగలికుంటతండ, వెంకటరామాపురం, ఎర్రకుం టతండా గ్రామాల్లో బుధవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చలికంటి నరేష్ మంచినీటి పథకాలు, ట్యాంకులు, బోరింగ్‌లు, మోటార్ల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలందరికీ పుష్కలంగా మంచినీరు, త్రాగునీరు అందించేం దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, మంచినీటి పథకాలు, మోటార్లు, పైపులైన్లు ప్రతి గ్రామంలో ప్రతి బజార్‌లో పరిశీలిస్తున్నామని, మరమ్మతులు చేయవలసి న చోట అన్ని నమోదు చేసుకుంటున్నామని, ఫిబ్రవరి 12 వరకు అన్ని గ్రామాల్లో పరిశీలించిన తర్వాత తదుపరి పైపులైన్ల లీకేజీలు, మోటార్ల రిపేర్లు మరమ ్మతు లు చేయిస్తామని, పుష్కలంగా ప్రజలకు ప్రతి వాడకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,బానోతు సునిత,అకాశపు పవన్‌కుమా ర్,షేక్ మోసిన్‌తోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.






## అవుట్ సోర్సింగ్ కార్మికుని కుటుంబానికి రూ.60 వేల ఆర్థిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాలి ్ట కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికునిగా పని చేస్తున్న మేళ్లచెరువు రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని ఇద్దరు కుమార్తెలకు మున్సిపాల్టీ రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రూ.60 వేలు వారి పేరుమీద ఫిక్ ్సడ్ డిపాజిట్ బాండ్లను బుధవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన రవి అకాల మరణం చెందటం బాధాకరమని, వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఇద్దరు కుమార్తెలకు అందరం కొంత మొత్తం జమచేసి రూ.60 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు కుమార్తెల పేరుమీద కొనుగోలు చేసి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఆకుల నర్సింహారావు,కాంపాటి విజయ్,మేరిగ దుర్గారావు,నిమ్మల మల్లేష ,శివకుమార్,చాముండేశ్వరి,కస్తాల సైదులు,నర్సిరెడ్డి,రాజశేఖర్ తది తరులున్నారు.

## స్పందన నాట్యకళా మండలి ఆధ్వర్యంలో 23న పాటల పోటీలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన స్పందన నాట్యకళామండలి ఆధ్వర్యంలో మహా శివరాత్రి పండుగను పురస ్కరించుకొని ఫిబ్రవరి 23న దివంగత గాన గంధర్వుడు ఎస్. పి.బా జ్ఞాపకార్థం పాటల పోటీలు నిర్వహి ్తస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు కొట్టు లక్ష్మినారాయణ(బాబు) బుధవారం కరప త్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పాటల పోటీల్లో పాల్గొనే కళాకారులు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గానం చేసిన పాటలకే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. విజేతలకు మొదటి బహు మతి రూ.10 వేలు,ద్వితీయ బహుమతి రూ.8 వేలు, తృతీయ బహుమతి రూ.6 వేలు, 4వ బహుమతి రూ.4 వేలు, 5వ బహుమతి రూ.2 వేలు పారితోషికం అందించడం జరుగుతుందని, ఇతర గాయకులు పాడిన పాటలు పాడిన వారికి 5గురిని స్పెషల్ జ్యూరీ అవార్డులు, 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.150లు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. లేదా ఫోన్ నెంబర్లుః 8341109197, 7013460121, 93 96768922 లకు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తమ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గొట్టె రామయ ్య,ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణ ప్రసాద్, ప్రచార కార్యదర్శి గోపనబోయిన వెంకటేశ్వర్లు,కోలా శ్రీనివాస్,చిలకరాజు లింగయ్య,నలమాద శ్రీనివాస్,ఇతర పట్టణ ప్రముఖులు కార్యక్రమం లో పాలుపంచుకుంటారని కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు పడతాయి.

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 5:*

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు పడతాయనీ వరల్డ్ రికార్డర్ ఇన్ మైండ్ పవర్ మోటివేషన్ స్పీకర్ టి. వేణుగోపాల్ రెడ్డి అన్నారు.. అనంతరం మండలంలో ఉన్న ప్రతి పాఠశాల నుండి ముగ్గురు మెరిట్ విద్యార్థులకు మెడల్స్ ను బహుమతిగా మరియు ప్రతి పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చి ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు



# రాజపేట మండల రైతు జెసి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

రాజాపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవా

రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో సాగు జలాల కోసం బుధవారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సాగు జలాల కోసం అఖిలపక్షంతో కలిసి రైతులు ఏర్పాటు చేసుకున్న జేఏసీ చేపడుతున్న నిరసన లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ద్వారా విన్నవించుకున్నారు. రాజపేట మండల రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రాజపేట మండలానికి



కాలేశ్వరం 15వ, ప్రాజెక్టు ద్వారా గొలుసుకట్టు చెరువులన్నీ నింపి సాగునీరు అందించాలని రైతులను మోసం చేయవద్దని జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీరయ్య, సిద్ధులు, లక్ష్మయ్య పుల్లయ్య రైతులు పాల్గొన్నారు.




# అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



గత రెండురోజులుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్‌లు తలపెట్టిన చలోఅసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచ్‌లు కోనేటిస్వామి, పర్వతం మధు, ప్రసాద్, ముసిని సునీతరాజు, మహమ్మద్ కలిలాబేగం ఆజాం, శివరాత్రి రాజ నరసయ్య, పంజాల తార శ్రీధర్ గౌడ్, తాతిరెడ్డి భవాని శశిధర్‌రెడ్డి లను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికోసం అప్పులుతెచ్చి ఉన్నఆస్తులుఅమ్మి ఊరుబాగు కోసం పాటుపడితే నేడు ప్రభుత్వం మాపెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా సర్పంచ్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు తమపార్టీ అధికారంలోకి వస్తే నెలరోజుల వ్యవధిలో పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని చెప్పి సంవత్సరకాలం గడుస్తున్నప్పటికీ సమస్యలు పట్టించుకోకపోగా తమ సమస్యలు చెప్పుకోవాలంటే అవకాశం కల్పించకుండా ఎక్కడికక్కడే అర్ధరాత్రి పోలీసులచే అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తమపెండింగ్ బిల్లును వెంటనే విడుదలచేసి తమకు న్యాయం చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీజెండా ఎగరాలి



బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీజెండా ఎగరాలని కొడ్వటూరు క్లస్టర్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మసూద్ దయాకర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలమేరకు బుధవారం బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి గ్రామాలలో మాజీ సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్నహాక సమావేశాని ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మసూద్ దయాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీకార్యకర్త మనపార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినహామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతీఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# దేవాలయం వద్ద నల్ల కనెక్షన్ కు విరాళం అందజేత

తుర్కపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం వద్ద నల్లా కనెక్షన్ కు రామ్ శెట్టి పల్లి కి చెందిన తోట నాగేశ్వర్ 7116 విరాళాన్ని అందజేశారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. నల్ల కనెక్షన్ కు విరాళం అందజేసినందుకు అభినందనలు తెలియజేశారు

# నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

ఆలేరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



నేడు ఆలేరు మండలం శారాజిపేట, గొలనుకొండ, కొలనుపాక ,పటేల్ గూడెం సబ్ స్టేషన్లో మరమ్మత్తు పనులు ఉన్న కారణంగా ఆ యొక్క సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత


మోటకొండూర్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కుల గణన సర్వే అంత తప్పుల తడకే అని కాంగ్రెస్ పార్టీ సర్వే అంతా బోగసే అని ఆలేరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆమే బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఒక్కరోజు సర్వేనే పకడ్బందీగా చేశారని ఒక్కొక్క ఇంటి వద్ద 15 నిమిషాల పాటు అధికారులు ఉండి సర్వే నిర్వహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, రైతుబంధు కన్వీనర్ భూమండ్ల ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నరసింహ, మాజీ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, మాజీ కోఆప్షన్ ఎండి బురాన్, మల్కా గౌరయ్య, శిర బోయిన నర్సింగ్ యాదవ్ యువజన యువజన నాయకులు జీవిలికపల్లి వెంకటేష్, నాయకులు బొట్ల మహేష్, దడిగ మధు, బొట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే హామీ విస్మరించడంతో బిక్షాటనతో నిరసన

రాజాపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత ప్రకటించిన డెడ్ లైన్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విస్మరించారని రైతులను రాజపేట మండల ప్రజలను మోసం చేసినందుకు నిరసనగా రాజపేట మండల కేంద్రంలో గురువారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల జేఏసీ నాయకులు చిగుళ్ల బీరయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు వారాలుగా రైతులు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించకపోవడం విచారకరమన్నారు. నమ్మి ఓట్లేసిన రైతులను మోసం చేయడం తగునా అని ప్రశ్నించారు. మండల కేంద్రంలో జరిగే భిక్షాటన కార్యక్రమానికి రైతులు అఖిలపక్ష జేఏసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# చల్లూరు ప్రాథమిక పాఠశాలకు వంట పాత్రల బహూకరణ

రాజాపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవాం

రాజపేట మండలం చల్లూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాన్న భోజన వంట పాత్రలు సరిగా లేక వంటకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ .ఝాన్సీ విజ్ఞాపన మేరకు బీజేపీ సీనియర్ నాయకులు పెంట.రామకృష్ణ తండ్రి పెంట యాదగిరి జ్ఞాపకార్థం కావలసిన పాత్రలు బుధవారం బహుకరించారు. రామకృష్ణ కు ఉపాధ్యాయులు, వంటచేసేవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెంట సత్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగు రాంచేంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాటూరి వెంకటేష్, సీనియర్ నాయకులు పెంట దశరథ, సరిత, సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న బెజుగం రాజేశ్వర్

రాజపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం సమయంలో రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తాజా మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ స్నాక్స్ అందజేస్తున్నారు. ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం అయ్యేంత వరకు ప్రతిరోజు సుమారు వెయ్యి రూపాయల విలువైన అల్పాహారాన్ని బెజగం రాజేశ్వర్ అందజేయడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, ఉపాధ్యాయ బృందము ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పలకలు, బలపాలు పంపిణి

రాజపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు వసంత పంచమి పురస్కరించుకుని అక్షరాభ్యాసం జరిగింది. దాత గాద బిక్షపతి పిల్లలకు 20 మందికి పలకలు బలపాలు ప్యాకెట్లు బహుకరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుజాత, వసంత ఆశ వర్కర్స్ నిర్మల స్వరూప హెల్పర్ అరుణ తల్లులు పాల్గొన్నారు.



# బీసీలను రాజకీయంగా ఎదగకుండా కుట్రలు



తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని బిసి సంఘం నాయకులు బుధవారం నాడు మండల కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కులగల పై పలువురు బీసీ నాయకులు నిరసన తెలుపుతూ తిరుమలగిరి పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే, బిర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే నిర్వహించి బీసీల వివరాలు తక్కువ చేసి చూపించడం బిసి లను అవమానించడమేనని అన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అందులో బీసీ జనాభా 51 అని చెప్పి వారి యొక్క వివరాలు ప్రభుత్వ వెబ్సైట్లో పెట్టడం జరిగింది. ఆ సర్వే చేసి 11 సంవత్సరాలు అయినా ఆ శాతం, పెరగాలి తప్ప తక్కువ కావడం అనుమానాలను కలుగజేస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం రెండో విడత సమగ్ర కులగణన జరిపి సర్వేలో పాల్గొనని వారికి అవకాశం కల్పించి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, తిరుమలగిరి మున్సిపాలిటీ యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు చిర్రబోయిన హనుమంతు యాదవ్, కడెం లింగయ్య,,కొండ సోమయ్య, వంగరి బ్రహ్మం, కడెం మల్లయ్య,చింత కింది మురళి,మేడబోయిన వెంకన్న యాదవ్,కొండ సోమయ్య,చిలకల ప్రకాష్ ,ఆమనగంటి సత్యనారాయణ, చింతకింది సోమనారాయణ, ఆమనగంటి సత్యనారాయణ, పులిమామిడి బిక్షం , గూడూరు వెంకన్న,సత్యం, నాగరాజు, దామోదర్, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమం



..నూతనకల్.. ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

.ఈ నెల 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం పై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి మాట్లాడుతూ 1నుండి 19 సంత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర,2నుండి 19సంత్సరాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400ఞ్ఞ మాత్రలు ఉపయోగించాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్,ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నామినేషన్లు దాఖలు



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా మూడవ రోజైన బుధవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు .హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలానికి చెందిన బంకరాజు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున మరో సెట్ నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. నల్గొండకు చెందిన పన్నాల గోపాల్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అదనపు కలెక్టర్ ,వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జే. శ్రీనివాస్ ఉన్నారు. ఈనెల 3న నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజున ఒక నామినేషన్ దాఖలు కాక బుధవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల సంఖ్య మూడుకు చేరింది. నామినేషన్లు స్వీకరించే కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలందరూ సమన్వయంతో కలిసి పని చేయాలి



.. నూతనకల్... ఫిబ్రవరి 5 ప్రభాతవార్త..

.. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల్లో విజయకేతనం ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ . జడ్పీటీసీల ఎన్నికలలో విజయకేతనం ఎగర వెయ్యాలని మొదటినుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన కార్యకర్తలు. నాయకులకు కాంగ్రెస్ పార్టీ విస్మరించదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి లో పాలు పంచుకొనుటకై ఎమ్మెల్యే మందుల సామెల్ గారితో పనిచేసి మండలాన్ని అభివృద్ధి ప్రయాణంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో భూ రెడ్డి సంజీవరెడ్డి నకిరేకంటి వెంకన్న గుగులోత్ కృష్ణ నాయక్ తోణుకునూరి సైదులు గౌడ్ బంటు బద్రి గణేష్ యాదవ్ మధు శ్రీకాంత్ రాజలింగం రమేష్ ఫజ్జుల్ల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షనీయం



మద్దిరాల/ ఫిబ్రవరి 5: ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు నలభై రెండు శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కుల గణన చేసి రిజర్వేషన్లు ప్రకటించడం దేశం లోనే తెలంగాణ రాష్ట్రం మొదటి ధని అన్నారు.రాష్ట్రం లో బీసీలు, ఎస్సీ లు కాంగ్రెస్ పార్టీ వైపే వున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం తథ్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఎమ్మెల్యే మందుల సామేల్ ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే మందుల సామేల్ కు వ్యతిరేకంగా గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించమని,నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ ఒకటే గ్రూప్ అని ఎవరికైనా పార్టీలో సమస్యలు ఎదురైతే పార్టీలోనే పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య, తాళ్ళపల్లి సురేష్,ఏలేటి శ్యాం రెడ్డి, కోడి శ్రీశైలం, కాసిం,ఉమేష్,చెన్ను నాయక్, పొన్నం వెంకన్న, తీగలి వెంకన్న పాల్గొన్నారు.




## పాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్.

తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని తిరుమలగిరి తాసిల్దార్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 141 పడమర భాగం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మౌళిక వసతులు తాసిల్దార్ బి హరిప్రసాద్ బుధవారనాడు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ ఆర్ఐ మగ్దుం బాబా పాల్గొన్నారు

# వరి సాగు యాజమాన్య పద్ధతులు పైన శిక్షణ

మోతె... ఫిబ్రవరి 5 ప్రభాతవార్త..



వరి లో డ్రమ్ సీడర్ మరియు వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ , ఎ .కిరణ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే వరిని సాగుచేసే రైతులకు వరి సాగులో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారి పై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కేశాస్త్రవేత్తలు టి.మాధురీ మండల వ్యవసాయ అధికారి ఎ.అరుణ, గ్రామ కార్యదర్శి బక్కయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజన ప్లేట్లు,గ్లాసులు పంపిణీ

మోతె .. ఫిబ్రవరి 5 ప్రభాతవార్త..



మండలంలోని విభలాపురం లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన నాయిని వెంకన్న మనమరాలు శరణ్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజనం తినేందుకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ , పంచాయతీ కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచులు మొక్క వీరస్వామి ,ఏపూరి వీరస్వామి, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,మహేష్ ,వీరబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైట్ టీబీ ఇంజెక్షన్ తో క్షయ నిర్ధారణ మరింత వేగం డీఎంహెచ్వో డాక్టర్ కోటాచలం

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి05, (ప్రభాతవార్త):



క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించడానికి "సైట్" టీబి ఇంజక్షన్ ను ఉపయోగిస్తున్నట్లు సూర్యాపేట డీఎంహెచ్వో డాక్టర్ కోటాచలం అన్నారు. బుధవారం లింగగిరి పి ఎచ్ సి పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నిశ్చయ్ సివిర్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు లో "సైట్ టిబి" ఇంజక్షన్ ను టిబి జబ్బు బారినపడ్డ సంబంధీకులకు జిల్లాలో మొదటిసారి వేసి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి బారినపడ్డ వ్యక్తులను గుర్తించడంలో "సైట్ టీబీ" ఇంజక్షను వేగంగా రిజల్ట్ ఇస్తుందన్నారు. జిల్లాలో టీబీ నిర్ధారణకు కళ్లపరీక్ష, ఎక్స్ రే ద్వారానే కాకుండ సైట్ టిబి ఇంజక్షన్ ద్వారా రోగి యొక్క సంబంధిత వ్యక్తులకు వ్యాధి సంక్రమించిందో లేదో త్వరగా తెలుసుకోవచ్చని చెప్పారు . క్షయ వ్యాధి బారినపడ్డ వారి సంబంధీకులు 36 మందికి సైట్ ఇంజెక్షన్ లు, 106 గురికి ఎక్స్ రే లు, కళ్లే పరీక్ష కోసం 77మంది నుంచి శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాజియా తబుస్సం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జయ మనోరి, పల్మనాలజిస్ట్ డాక్టర్ పారెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ నాయక్ , డాక్టర్ పుష్పలత, పద్మ, మనోహర రాణి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్, మాధవ్, వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, మమత, శ్రీనివాస్ ,రమేష్ ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు. .

## సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి05, (ప్రభాతవార్త):

గత ఏదేళ్లలో గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి డిమాండ్ చేశారు. తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న సర్పంచులను బుధవారం వారి గ్రామాల్లో పోలీసులు గృహ నిర్బంధం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచ్ లు గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఏడాదిన్నర కాలం పూర్తయిన నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు . తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక పరువు కోసం ఆత్మహత్య చేసుకోవలిసిన దుస్థితి మాజీ సర్పంచులకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం బిల్లులను విడుదల చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైంది కాదని వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ లు బూరుగడ్డ సలీమా రంజాన్ , కరక్కాయలగూడెం కీత జయమ్మ , లక్కవరం గుండెపంగు సౌజన్య నరేష్ ,సీతారాంపురం అద్దంకి సైదేశ్వరరావు , మగ్రిగూడెం గల్లా సైదులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

గరిడేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామ శివారులో ఉన్న అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. మిర్యాలగూడ కోదాడు హైవే రోడ్డుపై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తులతో కలిసి ఆయన బుధవారం గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ హైవే రూట్లో అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, గత ఏడాది కాలంలో 13 ప్రమాదాలు చోటుచేసుకోగా, 9 మంది మృతి చెందారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కీసర నాగయ్య, దేవవరం సైదిరెడ్డి, గోపతి వీరయ్య, ఎర్రగుంట్ల మాదారు, కడప పెంటయ్య, సంద్ర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన వారికి ఇండ్లు పంపిణీ చేయాలి

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి05,



అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సీతారాంపురం లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని ఇల్లు లేని పేదల కోసం 8 ఏళ్ల క్రితం డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేపట్టిందని అన్నారు . సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ముగ్గురు కాంట్రాక్టర్లు మారారని అయినా పనులు చేపట్టకపోవడంతో కంప చెట్లు పెరిగి ఆ నిర్మాణాలు శిథిలావస్థకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం నిలిచిపోయిన పనులను ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల బతుకులు మారతాయని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ఓట్లు వేస్తే ఇంతవరకు ఇల్లు పూర్తి చేసి పంపిణీ చేయకపోవడం బాధాకరం అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,పేద వారందరికీ రేషన్ కార్డులు , మహిళలకు రూ 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం గా ఉన్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, బండి గోపి ,మాదూరి నరసింహా చారి ,తంగెళ్ల గోవరాజు, సైదమ్మ , పారుపల్లి శ్రీనివాసు, చిలక సైదులు, లక్ష్మమ్మ,మేకపోతుల వీరస్వామి, తురక శ్రీను, బుచ్చయ్య ,కనకయ్య ,తురక మట్టయ్య, బైరా చంద్రయ్య ,సామ్రాజ్యం ,సురేష్ ,సైదమ్మ ,దస్తగిరి ,సతీష్ , లక్ష్మమ్మ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారులు

గరిడేపల్లి,ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారులు బుధవారం సందర్శించి రికార్డులను,రిజిస్టర్ లను మరియు మాత శిశు సంరక్షణ రికార్డులను తనిఖీ చేశా రు.వ్యాధినిరోధక టీకాలకు సంబంధించి అబ్బిరెడ్డిగూడెం సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, వీరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్, లతీఫ్, సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మఠంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రభాతవార్త):

హుజూర్నగర్ శ్రీ విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరాన్ని మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరిస్రవంతి కిషోర్ రెడ్డి హుజూర్నగర్ మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు విజయ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ నర్సింగ్ రంజిత్ గౌడ్, డాక్టర్ వంశీకృష్ణ, నర్సింగ్ స్వాతి జ్యోతిర్మయి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సుమారు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వల్లపు దాసు హనుమంతు పీపీపబిచారి దానయ్య శౌరి తదితరులు పాల్గొన్నారు



## ఇష్టపడి చదివి లక్ష్యాలు సాధించాలి

రాజాపేట, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

ఇష్టపడి చదివి లక్ష్యాలు సాధించాలని ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నారై తోకల ప్రభాకర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజుగౌడ్ లు అన్నారు. బుధవారం రాజాపేట మండలం నమిల ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు వసంత పంచమి పురస్కరించుకొని నోటు పుస్తకాలు పలకలు బలపాలు బహుకరించారు. పాఠశాలకు రెండు ఫ్యాన్లను బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మమత, భార్గవి లు పాల్గొన్నారు. దాత తోకల ప్రభాకర్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## నెల 12న, చల్లూరు లో మినీ సమ్మక్క సారలమ్మ జాతర

రాజపేట, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త

రాజపేట మండలం చల్లూరు గ్రామం లో సమ్మక్క సారక్క చిన్న పండగ తేదీని బుధవారం గ్రామస్తులు జాతర నిర్వాహకులు నిర్ణయించారు. గ్రామ పంచాయితీ వద్ద అన్నీ కులాల పెద్దమనుషులు, సమ్మక్క సారలమ్మ కమిటి ఆధ్వర్యం లో మిని సమ్మక్క సారలమ్మ పండగ గురుంచి క్లుప్తముగా మాట్లాడి తేది నిర్ణయించారు. ఈనెల 12వ తేదీ బుధవారం పున్నమి రోజున చల్లురు శివాలయం నుండి సమ్మక్క సారలమ్మ గుట్టకు ఊరేగింపు గా బయలు దేరి అమ్మవార్లకు పసుపు కుంకుమ తీసుకొని అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ ప్రజలు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని అమ్మ వార్లకు మొక్కులు చెల్లించుకొని మినీ సమ్మక్క సారలమ్మ పండగ విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాజాపేట ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త

ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా తనను గెలిపిస్తే నిస్వార్థ సేవలు అందిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. బుధవారం యుటిఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ



పాఠశాలను అభివృద్ధి చెందడానికి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఉపాధ్యాయులకు రావలసిన డి.ఏ.ల కోసం, పి. ఆర్. సి. కోసం కృషి చేస్తానని, రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైరెక్టరేట్ కోసం కృషి చేస్తానని టైం షెడ్యూల్ ను మార్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం. యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, మండల అధ్యక్షులు మధుసూదన్, సీనియర్ నాయకులు లెనిన్ , మైపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యాదయ్య మాట్లాడుతూ మరొకసారి యుటిఎఫ్ ఇతర సంఘాలు బలపరిచిన నర్సిరెడ్డి ని సంఘాలకు అతీతంగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## రాజాపేట లో ముఖ్యమంత్రి సబ్ కమిటీ బీర్ల ఐలయ్య ఫోటోలకు పాలాభిషేకం

రాజాపేట, ఫిబ్రవరి 5 (ప్రభాతవా

బీసీ కులగనన ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన రాజాపేట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి, క్యాబినెట్ సబ్ కమిటీ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజాపేట మండల ప్రజల పక్షాన, బీసీ ఎస్సీల కులస్తుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు. దేశంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి గౌడ్, దూది వెంకటపురం సత్యనారాయణ, బొంతు సుధాకర్, రావుల హరిబాబు, మేడిశెట్టి సురేందర్, పాండవుల బసవరాజ్, నర్సెట్టి కనకయ్య, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, గోలనుకొండ బిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామెల్ చిత్రపటానికి పాలాభిషేకం

*నూతనకల్... ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.*

.... మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి పాలాభిషేకం తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణను నిండు అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా



ఆగస్టులో తీర్పునిచ్చిన వెంటనే నిండు అసెంబ్లీలో వర్గీకరణ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇరుగు కిరణ్ నాగమల్లు వెంకన్న మధు కార్తీక్ శ్రీకాంత్ రమేష్ మల్లయ్య రాకేష్ శ్రీను సురేష్ నాగార్జున శ్రావణ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

*తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం బీసీల కుల గణన 42 నిర్ధారించినందుకు గాను కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు శాసనసభ్యులు మందుల సామేలు చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఈనాడు గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



ధరావతు జుమ్మిలాల్ నాయక్ ,మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య , దుప్పటి మల్లయ్య, ఫతేపురం సుధాకర్, గజ్జి లింగయ్య, వంగాల దానయ్య, ఎర్ర నరేష్, రాము గౌడ్, గణేష్, రాకేష్, లకుపతి, పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీ లో ప్రతిపాదించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*తుంగతుర్తి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

ఏబిసిడి వర్గీకరణ భారత దేశంలో మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ అహర్నిశలు చేసిన పోరాట ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు నాంది పలికిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లతో నేడు అభివృద్ధి పలాలు అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీలో వర్గీకరణ ప్రతిపాదించిన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మందుల స్వామీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ దాసరి శ్రీను మాచర్ల అనిల్ క్యాస్ట్రో దాసరి శ్రీను పోలేపాక అంజయ్య నాగరాజు మిట్ట గడుపుల అనూక్ ఆకారపు సైదులు ఆకారపు ఎల్లయ్య ఆకారపు ముత్తి లింగం గుండ గాని సుధాకర్ ఎన్ ఎస్ యు ఐ యువజన నాయకులు ప్రవీణ్, కొమ్ము జనార్ధన్ బొంకురి నాగయ్య వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు

# పోలీసులకు ఫైరింగ్ లో శిక్షణ

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీసు వార్షిక మోబిలైజేశన్ లో భాగంగా జిల్లా పోలీసు సిబ్బందికి ఆయుధ పరిజ్ఞానం, ఫైరింగ్ నిర్వహణపై శిక్షణ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు అర్మడ్ రిజర్వు అదికారుల పర్యవేక్షణలో నల్గొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ లో సూర్యాపేట జిల్లా పోలీసులకు ఫైరింగ్ నిర్వహించారు. బుధవారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి లు హాజరై ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగినది. జిల్లాలో ఉన్న 500 మంది పోలీసు సిబ్బంది ఈ ఫైరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఎస్పి మాట్లాడుతూ పోలీసు విధుల నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణలో సాంకేతికత తోపాటు ఆయుధ పరిజ్ఞానం అవ సరం ఉంటుంది అని తెలిపినారు, పోలీసు సిబ్బంది అందరూ ఫైరింగ్ చేయాలని తెలిపినారు. దీనిలో భాగంగానే సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నాం అని



తెలిపినారు. ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పినరసింహ చారి, ఏఆర్అడ్మిన్ ఇన్స్పెక్టర్ నారాయణ రాజు ఫైరింగ్ ప్రాక్టీస్ ను పర్యవేక్షణ చేశారు. ఆర్ఎస్ఐ లు సురేష్, రాజశేఖర్, సాయిరాం లు ఫైరింగ్ రేంజ్ నందు విధులు నిర్వర్తించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

*తుంగతుర్తి.ఫిబ్రవరి 5. ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూర్యాపేట లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్, న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు సూర్యాపేట లైన్స్ క్లబ్ సౌజన్యంతో గుడిపూడి వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్, డిక్షనరీ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు బాగా కష్టపడిచదువుకుని తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు



మంచి పేరు తేవాలని అన్నారు. సమా జంలో చదువుతూనే ఏదైనా సాదించవచ్చని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొండేపల్లి లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ పటేల్ నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పీడీ యాకయ్య, ఉపాధ్యాయులు సహదేవ్, నవీన్ ప్రసాద్, రవి, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అటవీ కార్యాలయానికి కొత్త కళ

*గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త*

గూడూరు అటవీశాఖ కార్యాలయం కొత్త కళను సంతరించుకుంటోంది. ఇక్కడ ఒకే ప్రాంగణంలో అటవీ క్షేత్రాధికారి కార్యాలయం, అటవీ డివిజన్ కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. ఈ మధ్యనే ఎఫ్డిఓ కార్యాలయాన్ని అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవన సముదాయంలోకి మార్చి నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ కార్యాలయాల ప్రాంగణానికి ముందువైపున ఉన్న కాంపౌండ్ వాల్పై వన్య మృగాలు, వన్య ప్రాణుల బొమ్మలతో అందంగా పెయింటింగ్లు వేస్తున్నారు. కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్న ఈ చిత్రాలు అడవుల రక్షణ, వన్యప్రాణుల పరిరక్షణకు సంబంధించిన సందేశాలనిచ్చే విధంగా ఉన్నాయి.తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామెల్ చిత్రపటానికి పాలాభిషేకం

*నూతనకల్... ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి పాలాభిషేకం తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణను నిండు అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టులో తీర్పునిచ్చిన వెంటనే నిండు అసెంబ్లీలో వర్గీకరణ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇరుగు కిరణ్ నాగమల్లు వెంకన్న మధు కార్తీక్ శ్రీకాంత్ రమేష్ మల్లయ్య రాకేష్ శ్రీను సురేష్ నాగార్జున శ్రావణ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ లో సత్తా చాటిన సల్మా

*నాగారం ఫిబ్రవరి 5*


పోలీస్ శాఖ కరీంనగర్ లో నిర్వహించిన మూడవ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో నాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సల్మా బేగం వాలీబాల్ క్రీడల్లో ఫిఫ్త్ జోన్ తరఫున పాల్గొని రెండవ బహుమతి గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ను పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు



## లక్ష డప్పులు వేయిగొంతుల సభకు ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకపోవడం బాధాకరం

*నూతనకల్... ఫిబ్రవరి 5 ప్రభాతవార్త...*

. లక్ష డబ్బులు వేయి గొంతుకల సభకు రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకపోవడం బాధాకరమని ఎస్సీ సెల్ నాయకులు బత్తుల విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ కోసం గత 35 ఏళ్లుగా మొక్కవోని దీక్షితో శ్రమిస్తూ నేడు ఆ కల సహకారం అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు క్యాబినెట్లో తీర్మానం చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి నేడు అదే రిజర్వేషన్ల అంశంపై లక్ష డప్పులు వేయి గొంతుల పేరుతో జరుగుతున్నటువంటి సభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అనేది దేనికి సంకేతం అనీ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మాదిగలంతా ఇంటికో మనిషి సంఖకు డప్పు తో ప్రతి ఊరురా వాడ వాడ ప్రచారాల నిర్వహించుకుని సభకు వెళ్లాలన్న ఉత్సాహంతో ఏర్పాట్లు చేసుకున్న మాదిగ బిడ్డలకు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమతినివ్వకపోవడం చాలా బాధాకరంగా ఉందని మాదిగలకపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే భేషరతుగా అనుమతిని కొనసాగించి కార్యక్రమాన్ని కొనసాగించడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని లేనియెడల మాదిగ సమాజం ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*హుజూర్నగర్టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

హుజూర్నగర్ పట్టణంలో గురువారం విద్యుత్ పనుల్లో భాగంగా ఎల్టి-5 వైరు లైన్ లాగుట కోసం గాంధీపార్క్, పీర్లకొట్టం ప్రాంతం, లింగగిరిరోడ్డు, రెడ్డిబజార్,గోవిందపురం ప్రాంతాల్లో ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయడం జరుగతుందని ఏఈ రాంప్రసాద్తెలిపారు. సంబంధిత వార్డులకు చెందిన వినియోగదారులు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు జరుగుతున్న పనులకు సహకరించాలని ఆయన కోరారు.

# పెద్దగట్టు జాతరకు ఏర్పాటు చేయాలి

## సమీక్ష సమావేశంలో అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



శ్రీ లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. బుధవారం సూర్యాపేటలోని దురాజ్ పల్లి పెద్దగట్టు వద్ద సంబంధిత శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పెద్దగట్టు వద్ద బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని, అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే పార్కింగ్ ప్రదేశాలు వద్ద, ట్రాఫిక్ నియంత్రణ, చేయుటకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని అలాగే భక్తుల కొరకు ప్రవేశ ద్వారాలు నిష్క్రమణ ద్వారా వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, వివిపి ల కోసం ప్రోటోకాల్ అధికారిని నియమించాలని, సూపర్ డెంటల్ ఆఫ్ పోలీస్ రవికుమార్ కు కలెక్టర్ తెలిపారు. విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నిచోట్ల లైట్లు ఏర్పాట్లు ఉండాలని అలాగే జాతరకోవచ్చు భక్తుల అహ్లాదం కొరకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసిన పిదప అన్ని వినోద వస్తువులతో ట్రైలర్ రన్ నిర్వహించాలని, అనుమతులు నిబంధనలకు కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు, అలాగే వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా విధులు ఏర్పాటు చేయాలని దగ్గరలో ఉన్న పీహెచ్సీ లలో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం కు ఆదేశించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఆలయం చుట్టూ కలర్ లైటింగ్ ఏర్పాట్లు, అవసరమైన చోట ప్రసాద్ కౌంటర్లు అమర్చటం అలాగే ఆలయం పైన ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని జాతర జరుగుతైంలో కామన్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, దీనికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిపిఒ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎండోమెంట్ ఈవో కుశలయ్య, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి , సూపర్నెంట్ పద్మారావు, తాసిల్దారులు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఈఈ మాధవి, ఏఈ రాహూల్,ఈఈ ఆర్డబ్ల్యూఎస్ వైస్ శ్రీనివాసరావు ,గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, డి టి ఓ సురేష్ రెడ్డి ,ఫైర్ ఆఫీసర్ నారాయణ, డి ఎం ఆర్ టీసీ డి సుందర్. ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పూర్తినామినేషన్ల స్వీకరణ

## కేంద్రాల గుర్తింపుపోలింగ్ సిబ్బంది నియామకంపై కసరత్తు

## గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల వాతావరణం

భువనగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అడుగులు వేయడంతో క్షేత్రస్థాయిలోని అధికార యంత్రాంగాన్ని జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణను పూర్తి చేయడంతో పాటు నామినేషన్ పత్రాలు దాఖలు చేసే నిర్వాణ కేంద్రాలను గుర్తించే పనిని జిల్లా అధికారులు పూర్తి చేస్తున్నారు .ఇప్పటికే జిల్లా పరిధిలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు అవసరం ఉంటాయో గణాంకాలు సేకరించి వాటి ప్రక్రియను పూర్తి చేశారు .బుధవారం మండలాల వారీగా క్షేత్రస్థాయి అధికారులకు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్థానిక సంస్థల నిర్వహణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు .యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 428 గ్రామపంచాయతీలో 3712 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయడంతో పాటు అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సును ఆలేరు మండల కేంద్రంలోని గోడౌన్లో నిల్వ చేశారు .ఇది ఇలా ఉండగా జిల్లాలో ఐదు లక్షల 32 వేల481 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మరో వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశాలు ఉండడంతో జిల్లా అధికార యంత్రం అప్రమత్తమై ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందిని ఎలా







నియమించుకోవాలో ,అందుకు అవసరమైన మార్గదర్శకాలను బుధవారం క్షేత్రస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 116 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ,జిల్లా పంచాయతీ అధికారి సునందలు క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది ఎంత అవసరమో, గతంలో ఎన్నికలు నిర్వహించిన సీనియర్ అధికారులతో సమాలోచనలు చేసి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా 428 గ్రామపంచాయతీలో 3712 వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించడానికి అధికారులు చేస్తున్న కసరత్తులో భాగంగా పోలింగ్ కేంద్రాలను గుర్తించే పని దాదాపు పూర్తి చేశారు .జిల్లాలోని ఆలేరు మండలంలో 16 సర్పంచ్, 140 వార్డులకు, రాజాపేట




మండలంలో 23 సర్పంచ్ 206 వార్డులకు యాదగిరిగుట్ట మండలంలో 23 సర్పంచులకు, 19 8 వార్డులకు ,మోటా కొండూరు మండలంలో 20 గ్రామ పంచాయతీలకు ,170 వార్డులకు, అడ్డగూడూరు మండలంలో 17 సర్పంచ్లకు, 150 వార్డులకు మోత్కూరు మండలంలో 10 సర్పంచులకు, 88 వార్డులకు బొమ్మలరామారం మండలంలో 35 సర్పంచులకు, 284 వార్డులకు తుర్కపల్లి మండలంలో 33 సర్పంచులకు, 266 వార్డులకు ఆత్మకూరు మండలంలో 23 సర్పంచులకు,1 92 వార్డులకు గుండాల మండలంలో 20 సర్పంచులకు ,182 వార్డులకు భువనగిరి మండలంలో 34 సర్పంచ్లకు 284 వార్డులకు బీబీనగర్ మండలంలో 34 సర్పంచ్లకు, 284 వార్డులకు రామన్నపేట మండలంలో 24 సర్పంచ్లకు ,232 వార్డులకు వలిగొండ మండలంలో 37 సర్పంచులకు 330 వార్డులకు, పోచంపల్లి మండలంలో 22 సర్పంచులకు ,200 వార్డులకు చౌటుప్పల్ మండలంలో 26 సర్పంచ్లకు ,236 వార్డులకు నారాయణపురం మండలంలో 31 సర్పంచ్లకు ,260 వార్డులకు, ఎన్నికలు నిర్వహించేందుకు 3 712 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ముద్రణను పూర్తి చేశారు. ఏ మండలంలో ఎన్ని నామినేషన్ నిర్వాణ కేంద్రాలను అవసరం ఉంటాయో బుధవారం మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా అధికారులు సమాచారం సేకరించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 2011 జనాభా లెక్కల ప్రకారం రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేసే వాతావరణం కనిపిస్తుంటే బీసీల రిజర్వేషన్లు ఓటర్ల లెక్కల ప్రకారం గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గ్రామపంచాయతీ సర్పంచ్లను మండల యూనిట్ గా ప్రభుత్వ నిర్దేశించిన రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రకటన చేయాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు అయ్యేలా పక్కా పర్యవేక్షణ చేపట్టాలి

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్

భువనగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామాలలో స్వీకరించిన ఎల్1, ఎల్ 2, ఎల్3 దరఖాస్తులను పక్కాగా పర్యవేక్షణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణపై రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ప్రభుత్వ మార్గ దర్శకాలను హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓ లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఎల్1నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారుల పేర్లు నమోదు చేయాలని, ఎల్2 నివేదికలో ఇంటి స్థలం లేనివారి లబ్ధిదారుల పేర్లు తీసుకోవాలన్నారు. అర్హులు కాని వారు ఎల్3 నివేదికలో నమోదు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్ధిదారులలో అర్హులైన వారి పేర్లు ఎల్3లో ఉంటే ఎల్1లోకి తీసుకోవాలని సూచించారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించి అందించాలన్నారు. అనర్హులకు మంజూరు జరిగితే బాధ్యులు అవుతారన్నారు.గతంలో మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించుకునేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు, అదనంగా పెంచుకునేందుకు, ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జలాల్ పూర్ గ్రామంలో చోరీ

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో బండ బాల్రెడ్డి రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్ళగా, మంగళవారం రాత్రి దొంగలు ఇంటి తాళాలు విరగొట్టి బీరువా పగలగొట్టి అందులో ఉన్న రూ.70,000 నగదు, తులం బంగారం గొలుసును ఎత్తుకెళ్లారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కొయ్యడ భరత్ ఇంటికి తాళం వేసి హైదరాబాద్కు వెళ్ళగా, గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం విరగొట్టి బీరువాలో ఉన్న తులం చైన్ ను ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టిబి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో ఇరువురు టిబి సోకిన రోగుల కు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి దత్తత తీసుకోని నిక్షయ్ మిత్ర కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం నివారించడం కోసం వారికి ఆరు నెలలు పాటు ఈ కిట్లను అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పున్న నాగిణి, వాసవిక్లబ్ జిల్లా కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారివెంపటి శబరినాథ్, డిస్ట్రిక్ట్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇంచార్జ్ వీరవెల్లి శ్రీలత, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి గరిణె జ్యోతి, కుంకు శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఉన్నారు.